


పాత్రికేయులకు, పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు డెస్క్ సిబ్బందికి
దీపావళి శుభాకాంక్షలు...

సెలవు : నేడు దీపావళి సంధర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. పాఠకులు గమనించగలరు.
ఇట్లు : ఎడిటర్ ది క్రైమ్ న్యూస్



Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 31, 2024 | సంపుటి - 20 | సంచిక 35 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## దగ్గరపడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా**

**ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి**



న్యూయార్క్ : అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమే ఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్ని స్తున్నారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. 2లో

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

## కులగణన హామిని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్

### సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం

### భవిష్యత్ జనగణనకు ప్రామాణికంగా సర్వే

### గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సిఎం రేవంత్

ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామిని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు.



హైదరాబాద్ : కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు. నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. 2లో



## విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్నాం

**రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ సంబురాలు**

హైదరాబాద్ : కరెంట్ చార్జీలను పెంచాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి చెక్ పెట్టించ గలిగామని బీఆర్ఎస్ చెబుతోంది. ఇఆర్‌సిని కలి వాదనలు సక్రమంగా వినిపిం చడం వల్లనే పెంపు సాధ్యం కాలేదని అంటున్నారు. సామాన్యుడిపై విద్యుత్ భారం పడకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ముందు తమ వాదనలు బలంగా వినిపించి పేద ప్రజలపై భారం పడకుండా చూడడంలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన గొప్ప విజయం 2లో

## బంగారం ధరల పరుగులు

**దీపావళికి కలసిరాని కాలం**

**పెళ్లిళ్ల సీజన్ కోసం వ్యాపారుల చూపు**




2లో

ముంబై : దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ధరల కారణంగా బాగా డబ్బున్న వాళ్లు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు బంగారం అందుబాటులో ఉండడం లేదు. బాంగారం ఏకంగా 80వేలు దాటడం కలవరపెడుతోంది.

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ది ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. 2లో

## పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

**కేంద్రం నిధులు ఇచ్చినా దారి మళ్లించిన రేవంత్**

**రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు**

**సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు**



గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు.

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరు నెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. 2లో

## మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

**ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం**

**మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం ఇవ్వాలి**

**రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు 2లో




## మహిళలకు ఏటా మూడు ఫ్రీ సిలిండర్లు




### ఆయిల్ కంపెనీలకు చెక్కు అందచేసిన చంద్రబాబు

అమరావతి : సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.ఈ మేరకు ఆయిల్ కంపెనీలకు చెక్కును అందచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2లో

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన

త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశానికే తెలంగాణ అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదీన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగితే భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 50 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కులగణన ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించ డమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

## పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్‌లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచిపెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్య్రం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.

## బంగారం ధరల పరుగులు

పెళ్లిళ్ల సీజన్ ఆరంభం కావడం, ధనత్రయోదశి పండగలు వచ్చినా బంగారం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే సాగాయి. బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. 80వేల మార్కును దాటిన తరవాత కిందికి దిగి రావడం లేదు. రాకుండా వ్యాపారులు కూడా తమవంతు యత్నాలు చేస్తున్నారు. మరోవైపు బంగారం ధర స్థిరంగా ఉన్నప్పటికీ, అటు వెండి ధరలు మాత్రం పెరిగాయి. ఇక కిలో వెండి ధర రూ. లక్షకు చేరుకుంది. పరిశ్రమల యూనిట్లు, నాణెపు తయారీ పరిశ్రమల నుంచి డిమాండ్ పెరగడంతో వెండి ధర పెరిగింది. పుత్తడి ధరలు పెరగడంతో గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు కనీసం 30 నుంచి 50 శాతం తగ్గుతాయని మార్కెట్ వర్గాల అంచనా. అయితే దీపావళి, ధంతేరస్ పర్వదినాల సందర్భంగా కొనుగోళ్లు పుంజుకుంటాయని ఆభరణాల పరిశ్రమ ఆశించింది. రికార్డు స్థాయిలో ఎగిసిన పుత్తడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో కస్టమర్ల తాకిడి ఆశాజనకంగా వుంటుందని భావిస్తున్నారు. దేశీయంగా రిటైల్ మార్కెట్లో కూడా బంగారం పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో పసిడి లాభాల సిరులు కురిపిస్తుందనే అంచనాల్లో ఉన్నారు. దీపావళి అంటే దివ్వెలు, వెలుగుల సంబరం మాత్రమేకాదు. పసిడి కాంతుల కళకళలు కూడా. దసరా, దీపావళి పండుగ సీజన్ వచ్చిందంటే నగల వ్యాపారులకు బోలెడన్ని ఆశలు. లక్ష్మీదేవిని పూజించడం ఎంత ముఖ్యంగా భావిస్తారో... దీంతో పాటు బంగారం గానీ, ఏదో ఒక కొత్త వస్తువు కొనడం కూడా అంతే ఆనవాయితీ వస్తున్న క్రమంలో వారికి భారీ అంచనాలే ఉన్నాయి. అయితే ఇటీవల రికార్డు స్థాయికి చేరిన పసిడి దరలు దీపావళి నాటికి దిగి వస్తాయా అని కొనుగోలుదారులు ఆశగా ఎదురుచూస్తోంటే.. కొనుగోళ్లతో తమ షాపులు కళకళ లాడతాయా లేదా అని వ్యాపారులు ఆందోళనపడుతున్నారు. కొనుగోలుదారులు దీపావళికి ఎంతో కొంత బంగారాన్ని తమ సొంతం చేసుకోవాలనే ఆలోచనలో ఉంటారు. అయితే ఆకాశాన్నంటిన ధరలు మరింత దిగిరాకపోతాయా అనే మీమాంసలో చాలా మంది కొనుగోలు దారులున్నారు. క్షణక్షణానికి మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పుత్తడి ధర ఏ రోజు ఎంత పెరుగుతుందో.. ఎంత తగ్గుతుందో అంచనా వేయడం ఒకింత కష్టంగా మారింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ పరిస్థితులు, గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థ మందగమనం, ట్రేడ్‌వార్ తదితర కారణాల రీత్యా మొత్తం వ్యాపారం తక్కువగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. తక్కువ నుండి మధ్య స్థాయి వరకు జరిగే కొనుగోళ్లు తీవ్రంగా ప్రభావితమవుతాయని చెప్పారు. ధరలు పెరిగినా రానున్న పెళ్లిళ్ల సీజన్ కూడా తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు.

## మహిళలకు ఏటా మూడు ఫ్రీ సిలిండర్లు

ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫ్రైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు. కేవలం 29శాతం మాత్రమే రిపబ్లికన్ పార్టీకి మద్దతు పలుకుతున్నారు. అందుకే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఎక్కువగా భారతీయ మూలాలున్న వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే పుట్టి అక్కడే పెరిగిన వారికి పౌరసత్వం లభిస్తుంది. వారి తల్లిదండ్రులు ఏ దేశానికి చెందిన వారు అయినా అమెరికాలో పుడితే పౌరసత్వం తీసుకోవచ్చు. ఆటోమేటిక్‌గా నిబంధనల ప్రకారం వయసు రాగానే ఓటు హక్కు వస్తుంది. అలాగే గ్రీన్ కార్డు పొందిన వారికి కూడా ఓటు ఉంటుంది. ఇలా వేరేదేశాల్లో పుట్టి అమెరికాలో సెటిల్ అయిన వారికి పౌరసత్వం పొందిన వారికి అధ్యక్ష స్థానానికి పోటీ చేసే అవకాశం ఉండదు. కానీ రాష్ట్రాల్లో గవర్నర్ పోస్టుల వరకూ పోటీ చేయవచ్చు. మంత్రులుగా బాధ్యతలు తీసుకోవచ్చు. భారతీయలు ఈ అవకాశంతో కింది స్థాయి నుంచి ఎన్నికల్లో పోటీ చేసి పైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధానాలు భారతీయుల్ని కొంత వరకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. అయితే గతంలో ఆయన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదని ఈ సారి కూడా ఎదురు కావని చెప్పి రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. ఈ ఇద్దరిలో ఇండియన్స్ ఎవరి వైపు నిలబడతారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలుతుంది.

## మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు ఎకరా భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు.అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ తప్పుడు విధానాలతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ పెరిగిపోతున్నా.. తెలంగాణలో మాత్రం ఎందుకు తగ్గుతోందని నిలదీశారు. హైడ్రా ఎఫెక్ట్‌తో రియల్ ఎస్టేట్ రంగం ఢమాల్ ఢమాల్ అయ్యిందన్నారు. రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే తప్పుడు కేసులు పెట్టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో తనను.. కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. తమపైనే కాకుండా ప్రశ్నించే గొంతులపైనా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ పెట్టడం తుగ్లక్ చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి, దురాలోచనతోనే ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.35వేలకోట్ల ఖర్చు అని అంటున్నారని.. కేంద్రం ఫ్రీగా చేస్తున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయడం ఎందుకని నిలదీశారు. అలైన్‌మెంట్ మార్చాల్సిన అవసరం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం 11 నెలల్లోనే రూ.85వేలకోట్ల అప్పులు చేసిందన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమ పథకాల కోసం చేసిన అప్పు రూ.4,26,499కోట్లు మాత్రమేనన్నారు. పదినెలల కాంగ్రెస్ పాలనలోనే రూ.85వేలకోట్ల అప్పులు తీసుకున్నట్లుగా క్లియర్‌గా ఉందని.. బడ్జెటేతర రుణాల వివరాలను తమకు చెప్పలేదని కాగ్ తన నివేదికలో చెప్పిందని గుర్తు చేశారు. అప్పుల వివరాలు ఎందుకు చెప్పడం లేదని.. ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తీసుకున్న రుణాలను ఏం చేస్తున్నారని నిలదీశారు. రేవంత్‌కు ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చని.. తనకు క్రికెట్ కూడా తెలుసునన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోల్ కొట్టేది.. వికెట్ తీసేది తామేనన్నారు. రేవంత్ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరని.. ప్రశ్నించే గొంతుక కేటీఆర్‌పై పగబడుతున్నారన్నారు. ఫార్ములా రేసింగ్‌పై ఏసీబీ విచారణ చేయనివ్వాలని.. ఇంకా ఏయే కేసులు పెడతారో చూస్తామన్నారు.

## కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు

### నగరంలోని హెూటళ్లకు మరోసారి బెదిరింపు కాల్స్

తిరుపతి : ఆధ్యాత్మిక నగరి తిరుపతిలో వరుస బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. స్థానికులతోపాటు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆందోళనకు గుర్తిచేస్తున్నాయి. నగరంలోని హెూటళ్లకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. గ్యాస్, వాటర్ పైపులైన్లు, మురుగునీటి పైపుల్లో పేలుడు పదార్థాలు ఉంచామంటూ ఎనిమిది హెూటళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తాజ్, బ్లిస్, మినర్వా, చక్రి, పాయ్ వైస్రాయ్, రీనెస్ట్, గోల్డెన్ దులీప్ హెూటళ్లలో పోలీసులు.. డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు చేశారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఐఎస్ఐ పేరుతో మంగళవారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభమైన ఈ మెయిల్స్.. అర్ధరాత్రి వరకు కొనసాగాయి. కాగా, తమిళనాడులో ఐఎస్ఐ ఉగ్రవాది జాఫర్ సాదిక్?కు జైలు శిక్ష పడటంతో ఐఎస్ఐ ఉగ్రవాదుల పేరిట ఈ బెదిరింపులు వస్తున్నాయి. తమిళనాడుతో పాటు తిరుపతిలోని హెూటళ్లకు బాంబు మెయిల్స్ రావటం సమస్యగా మారింది. కంగారు పడాల్సిన అవసరం లేదని బెదిరింపు మెయిల్స్ ఎక్కడి నుంచి పంపుతున్నారనే విషయమై దర్యాప్తు జరుగుతోందని మొత్తం ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్నాం

సాధించిందని అంటున్నారు. విద్యుత్ బిల్లుల తగ్గింపుపై విజయం సాధించిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా రంగంలో అడ్డు అదుపులేకుండా విలీనాలు

### చేష్టలుడిగి చూస్తున్న సీసీఐ విస్తరిస్తున్న రిలయన్స్

న్యూఢిల్లీ : ఇటీవలి కాలంలో మీడియా రంగంలో విలీనాలు, భాగస్వామ్య ఒప్పందాలు పెద్ద ఎత్తున జరిగిపోతున్నాయి. దేశంలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు, పోటీపై ప్రభావం చూపే కార్యకలాపాలను నియంత్రించేందుకు 2003లో ఏర్పడిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చేష్టలుడిగి చూస్తూండి పోవడంతో విలీనాలు, ఒప్పందాలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయి. ఉదాహరణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)నే తీసుకుందాం. అది ఓ పారిశ్రామిక గ్రూపు. కానీ ఇప్పుడు మీడియా రంగంలో విస్తరిస్తోంది. ఇందుకు దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలే కారణం. మీడియా రంగంలో ఆర్ఐఎల్ విస్తరణ సీసీఐ బలహీనతకు అద్దం పడుతోంది. ఇటీవల ఆర్ఐఎల్, అతి పెద్ద అంతర్జాతీయ మీడియా సంస్థ డిస్నీకి చెందిన భారతీయ విభాగం చేతులు కలిపాయి. దేశంలోని వివిధ మీడియా సంస్థలను కొనుగోలు చేయడం, వాటితో ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుకోవడం లేదా వాటిలో విలీనం కావడం పేరు ఏదైనా ఈ రంగంలో రిలయన్స్ వేళ్లూనుకుపోతోందని చెప్పడానికి ఇవి ఉదాహరణలు. తాజాగా ఆర్ఐఎల్, వయాకామ్ 18, డిస్నీ చేతులు కలిపాయి. నూతన సంస్థలో వీటికి వరుసగా 16 శాతం, 46 శాతం, 36 శాతం వాటాలు ఉన్నాయి. కానీ ఇది రిలయన్స్ నియంత్రణలోనే ఉంటుంది. ఎందుకంటే వయాకామ్ 18లో మెజారిటీ వాటాలు రిలయన్స్‌వే. వాస్తవానికి గత దశాబ్ద కాలంగా మీడియా, కమ్యూనికేషన్ పరిశ్రమలలో ఆర్ఐఎల్ విస్తరిస్తూనే ఉంది. 2012లో టీవీ ప్రసారాలలో ప్రవేశించింది. బహు భాషా వ్యవస్థలను కలిగిన టీవీ-18, ఈటీవీని చేజిక్కించుకుంది. టీవీ వినోద విభాగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వయాకామ్ 18 యాజమాన్యం కూడా రిలయన్స్ చేతికే వచ్చింది. అయినప్పటికీ వార్త, వినోద విభాగాలలో ప్రత్యర్థి నెట్‌వర్క్‌ల ప్రాభవం ఏ మాత్రం మసకబారలేదు. అయితే ఇటీవలి ఒప్పందంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023లో దేశంలో మొదటి పది స్థానాలలో నిలిచిన ప్రసార సంస్థలలో వయాకామ్ 18, డిస్నీ 40 కూడా ఉన్నాయి. మొత్తం ప్రేక్షకులలో ఈ రెండింటి వాటా కలిపి 40 శాతం దాటింది. 2016లో రిలయన్స్ ఇండస్ట్రీస్ జియోని ప్రారంభించడం ద్వారా మొబైల్ టెలికమ్యూనికేషన్స్ రంగంలో అడుగు పెట్టింది. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల కారణంగా జియో సామ్రాజ్యం విస్తరించింది. మొబైల్ టెలికమ్యూనికేషన్ లైసెన్స్ పొందిన తర్వాత జియో ఇతర మొబైల్ ప్రొవైడర్ల నుండి వినియోగదారులను దూరం చేసింది. అటు సీసీఐ కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయింది. రిలయన్స్, డిస్నీ సంస్థలకు సీసీఐ 100 ప్రశ్నలు సంధించినప్పటికీ అవి ఏమిటో, వాటికి ఆ సంస్థలు ఇచ్చిన సమాధానమేమిటో ఎవరికీ తెలియదు. తాజాగా మూడు సంస్థల మధ్య కుదిరిన భాగస్వామ్య ఒప్పందంతో వాటికి మార్కెట్‌పై పూర్తి ఆధిపత్యం వచ్చింది.

## తెలంగాణ సచివాలయం సెక్యూరిటీలో మార్పు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ : సిఎం రేవంత్ భద్రత విషయంలో మార్పులు చేసిన పోలీస్ శాఖ సచివాలయం విషయంలోనూ మార్పులను చేపట్టింది. తెలంగాణ సచివాలయం వద్ద బందోబస్తు నిర్వహించే సెక్యూరిటీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీ ఎస్పీఎఫ్‌కు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏక పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీని ఇప్పటికే మార్చేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత కల్పిస్తున్నది. ఇప్పుడు సచివాలయం బందోబస్తు విషయంలోనూ ప్రత్యేక పోలీసు విభాగం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు బాధ్యతలను బదిలీ చేసింది. కాగా, గతంలో ఎస్పీఎఫ్ పర్యవేక్షణలోనే సచివాలయ బందోబస్తు కొనసాగింది. కానీ కొత్త సచివాలయం నిర్మాణం తర్వాత స్పెషల్ పోలీసులకు బాధ్యత అప్పగించారు. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన నేపథ్యంలో తిరిగి ఎస్పీఎఫ్‌కు సెక్యూరిటీ బందోబస్తు బాధ్యతను అప్పగించారు.

# ప్రజలపై బారీ విద్యుత్ బారం

## మోపేందుకు సిద్ధమైనా రేవంత్ సర్కార్

### - మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వం విద్యుత్ చార్జీల బారాన్ని అపడంలో విజయం

### - రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంచే ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని కేటీఆర్ ఒప్పించి ప్రజలపై విద్యుత్ బారం పడకుండా అపారని ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ రామగుండం బిఆర్ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్ అన్నారు. అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని పెంచే ప్రయత్నాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పబ్లిక్ హియరింగ్ లో ఒప్పించి మాఫీ చేయించిన క్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకల చేసుకున్నారు. గోదావరిఖని పట్టణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు పేల్చి ఆటపాటలతో సంబరాలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇదే క్రమంలో ఇటీవల విద్యుత్ చార్జీలు పెంచే ప్రయత్నంలో కేటీఆర్ ఈ.ఆర్.ఏ వద్ద ఒప్పించి మాఫీ చేయించారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల ప్రజలతో పాటు పరిశ్రమలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతాయన్నారు.కేటీఆర్ స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సికి ఒప్పించడం జరిగిందన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి ధన్యవాదాలు తెలిపే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ సంబరాలు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి దేవి గాధం విజయ పెంట రాజేష్ నాయకులు గోపు అయులయ్య యాదవ్ అచ్చే వేణు బొడ్డుపల్లి శ్రీనివాస్ మెతుకు దేవరాజ్ చల్లా రవీందర్ రెడ్డి జహిద్ పాషా పిల్లి రమేష్ సట్టు శ్రీనివాస్ నూతి తిరుపతి సింహచలం రత్నకర్ చల్లగురుగుల మెగిళి ఆర్యనపల్లి శ్రీనివాస్ రామరాజు ఇరుగురాళ్ల శ్రావన్ దాసరి అనంద్ ముద్దసాని సంధ్యా రెడ్డి వీరాలాల్ అల్లం అయులయ్య స్వప్న గఫార్ చింటూ ఓదేలు వెంకన్న వెంకటేష్ లక్ష్మి మునివర్ బచ్చాల మెగిలి తదితరులు పాల్గొన్నారు.








## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అందే సదానందం నియామకం



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి పెద్దపల్లి జిల్లా గుంజపడుగు గ్రామ వాస్తవాలు అందే సదానందం ను రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియమించడం జరిగింది. తన నియమాకానికి సహకరించిన జిల్లా, మండల, నియోజకవర్గ కమిటీ సభ్యులకు ,కుల బాంధవులకు రాష్ట్ర అధ్యక్షులకు పేరుపేరునా సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

## లాయర్లపై లాఠీ-చార్జ్ చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోఘజియాబాద్ కోర్టులో న్యాయవాదులపైపోలీసులు లాఠీచార్జి చేసిన సంఘటననురిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఒక న్యాయస్థానంలో న్యాయవాదులపై పోలిసులు దాడులు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ సంఘటనా చాలా విచారకరం అని ఆయన అన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా దాడులు చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. వెంటనే ఉన్నంత న్యాయస్థానం జోక్యం చేసుకుని విచారణ జరిపించి న్యాయవాదులపై దాడులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు భగవతి విద్యార్థి ఎంపిక







**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉషు పోటీలలో స్థానిక భగవతి పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. స్నితిక ప్రథమ బహుమతి, బంగారు పథకాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. కరీంనగర్ జిల్లా స్థాయి ఉషు పోటీలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తున్నారని తెలిపారు. తోమ్మిదో తరగతి చదువుతున్న కె. స్థితిక త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కని ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పర్యావరణ స్నేహిత దీపావళి....









**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పర్యావరణ స్నేహిత దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ ముందస్తు దీపావళి వేడుకలను నిర్వహించారు. భాణాసంచా కాల్చడం వల్ల కాలుష్యం పెరిగిపోతుందని,వాటి నుండి వచ్చే శబ్దాల వల్ల గుండెపోటు, వినికిడి సమస్యలు తలెత్తుతాయి అనే ఉద్దేశ్యంతో ఈ విధంగా గ్రీన్ దీపావళిని నిర్వహించారు. గ్రీన్ దీపావళి వల్ల పొదుపు చేయడం కూడా విద్యార్థుల్లో అలవడాలని,కాలుష్యాన్ని నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలపడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దీపాలను వెలిగించి,మనలో ఉండే అజ్ఞానాన్ని తొలగించేదే జ్ఞానం అనేది వెలుగు అని చాటి చెబుతూ విద్యార్థులు అనేక దీపాలను వెలిగిస్తూ "గ్రీన్ దీవాళి ఇస్ క్లీన్ దివాళి " అనే నినాదాలు చెబుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ముందస్తు దీపావళి వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్,కోఆర్డినేటర్స్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోనిఉప్పల్ గ్రామంలో మరణించిన నదునూరి సుధాకర్ వీరస్వామి గత 11 రోజుల కింద చనిపోగా వారి కుటుంబానికి అండగా నిలుస్తూ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు 50కిలో రైస్ బాగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఎర్రబెల్లి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు

## దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా లోని ప్రజలకు కలెక్టర్ దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని%ా% అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని, జిల్లా అభివృద్ధి కి తోడ్పడాలని కలెక్టర్ అన్నారు.

## జీడి మల్లేష్‌ను అభినందించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్



**జమ్మికుంట అక్టోబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ కరీంనగర్ జిల్లాలో అత్యధిక బిజెపి సభ్యత్వాలు చేపించడం పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ జరిగిన బిజెపి సమావేశంలో జీడి మల్లెష్ ను శాలువా కప్పి అభినందించడం జరిగింది. జమ్మికుంట పట్టణంలోని 39 బూత్ లల్లో సుమారు 11 వేల సభ్యత్వాలు చేపించినట్టు జీడి మలేష్ తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం కావడానికి నాతోపాటు బీజేపీ పట్టణ కమిటీ,బూత్ అధ్యక్షుల సమిష్టి కృషి అని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగానే ప్రజలు పెద్దయెత్తున, స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకున్నారని మల్లేష్ అన్నారు.

## గోదావరిఖని, మంథని డిపోల నుండి హైదరాబాద్‌కు హోమ్ డెలివరీ ఆర్టీసీ కార్గో




**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోదావరిఖని డిపో, మంథని డిపో పరిధిలోగల టిజిఎస్ ఆర్టిసి కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ల నుండి హైదరాబాదులోని దాదాపు 31 ప్రాంతాలకు హోమ్ డెలివరీ సౌకర్యం కలదని కరీంనగర్ రీజియన్ కార్గో లాజిస్టిక్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటన తెలిపారు. వేగవంతంగా సురక్షితంగా వస్తువులను, సరుకులను పార్సిలను హైదరాబాద్ నగరంలో సూచించిన ప్రాంతాలకు చేరవేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగాపార్సిల్‌లను బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్ కోడ్ నంబర్లను బుకింగ్ కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన సూచించారు. కాగా హైదరాబాదులోని 31 ప్రాంతాలకు పార్సిల్‌లను చేరవేయడానికిగాను పెద్దపెల్లి జిల్లా పరిధిలోని గోదావరిఖని డిపో, మంథని డిపోలలోని కార్గో బుకింగ్ కేంద్రాలను కస్టమర్లు సంప్రదించాలని కార్గో లాజిస్టిక్ సర్వీసెస్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కె.లక్ష్మణ్ తెలిపారు. మరిన్ని వివరాలకై సెల్‌ఫోన్ నెంబర్ 9154298554లో సంప్రదించాలని ఆయన కోరారు.

# సంపాదకీయం

## దీపాల వెలుగుల పరమార్థమే దీపావళి

దీపావళి అంటే దీపముల వరుస. చీకటి నుంచి వెలుగులోకి రావడం అనేది అంతరార్థం. మనచుట్టూ ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి. నరక చతుర్దశి రోజున అభ్యంగన స్నానం చేయాలి. అమావాస్య కనుక ప్రపంచమంతా చీకట్లు ఆవరించి ఉంటాయి. ఈ చీకట్లను పాదోలేందుకు దీపాలు వెలిగించాలన్న ఆలోచనతోనే దీపావళి జరుపుతారు. దీపాల వెలుగుల కారణంగా చీడపీడలు, పురుగూ పుట్రా, అడవి జంతువుల భయం ఉండదన్న భావన కూడా ఉంది. నరకాసురుడు మరణించిన రోజుగా నరకచతుర్దశినీ, దీపావళినీ వేడుక చేసుకుంటాం. ఈ పండుగ నుంచి మనం గ్రహించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పండుగను నరకాసుర వధకు సంకేతంగా కాదు, మన లోపల ఉన్న దోషాలను తొలగించుకోవడానికి ఒక సంకల్పంగా జరుపుకోవాలి. అప్పుడే అది నిజమైన దీపావళి అవుతుంది. లేకపోతే డబ్బు ఖర్చు, నూనె ఖర్చు, టపాకాయల ఖర్చు తప్ప ప్రయోజనం ఉండదు. నరకం వలన భయం లేకుండా నరక చతుర్దశి నాడు స్నానం చెయ్యాలని నరక చతుర్దశి గురించి యమధర్మరాజుని ఉద్దేశించి చెప్పినట్లు భవిష్య పురాణం చెబుతోంది. శ్రీరాముడు ఆశ్వయుజ మాసంలో విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించి అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడయ్యాడు. మహావిష్ణువు వామనావతారం ఎత్తి బలిచక్రవర్తిని పాతాళ లోకానికి పంపించాడు. అయినప్పటికీ బలి శ్రీహరినే ధ్యానిం చాడు. దానికి సంతోషించిన శ్రీహరి 'నీవు దీపావళి రోజున పాతాళ లోకం నుంచి భూలోకానికి వచ్చి ఈ ఒక్కరోజు పరిపాలన చెయ్యి' అన్నాడు. ఆ రోజు వెలిగించే దీపాలకే బలిదీపం అని పేరు. వరాహావతారం లో విష్ణుమూర్తికి, భూదేవికి జన్మించినవాడే నరకాసురుడు. బ్రహ్మ వల్ల వరాలు పొంది దేవతల్ని బాధ పెట్టాడు. దేవతలందరూ దేవేంద్రుని వద్దకు వెళ్లి తమ బాధ చెప్పుకోగా దేవేంద్రుడు దేవతలందరితో కలిసి విష్ణు మూర్తి వద్దకు వెళ్లి ప్రార్థించగా శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకుడిని వధించారు. భూదేవి కూడా నరకుడి మరణానికి బాధపడలేదు. ఆమె అతనొక్కడికే తల్లి కాదు, భూమి మీద జీవించే ప్రతివారికి తల్లే కదా. పుత్ర శోకాన్ని మరచి నరకుని పేరు మీద పండుగగా ప్రజలు జరుపుకోవాలని శ్రీమహావిష్ణువుని ప్రార్థించింది. అదే నరక చతుర్దశి. ఆ తర్వాత రోజే ఆనందోత్సాహాలతో జరుపుకునే దీపావళి పండుగ. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నింపే పండుగ దీపావళి. చీకటిపై వెలుగు, చెడుపైన మంచి, అజ్ఞానం మీద జ్ఞానం సాధించిన గెలుపునకు ప్రతీక ఈ పండుగ. దీపావళి పండుగ అంటే ప్రముఖంగా గుర్తొచ్చేవి పట్టుబట్టలు, పిండివంటలు, బాణాసంచా, దీపాల కాంతులు. దేశ ప్రజలు తమదైన శైలిలో పండుగను ఒక్కో చోట ఒక్కో విధంగా చేసుకుంటారు. ఉత్తర, దక్షిణ భారత ప్రజలు తమదైన సంప్రదాయాలతో, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. అయితే ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో పండుగ జరుపుకునే పద్ధతులలే కాదు అందుకు గల కారణాలు కూడా వేరు. పండుగ ఎందుకు జరుపుకుంటున్నారనే దానిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో కథ ప్రచారంలో ఉంది. శ్రీ మహావిష్ణువు వరాహ అవతారంలో ఉండగా వరాహస్వామి, భూదేవిలకు అసుర సంధ్యా సమయంలో నరకుడు జన్మిస్తాడు. తప్పస్సుతో శివుడి చేత వరం పొంది దేవమానవులను చిత్రహింసలకు గురి చేస్తుంటాడు. నరకాసురుడు తల్లి చేతుల్లోనే చంప బడాలనే వరం పొందిన కారణంగా ఎదురులేని వాడై లోకాలను ముప్పతిప్పలు పెడుతుంటాడు. దీంతో భయాందోళనకు గురైన దేవతలు శ్రీ మహావిష్ణువుని శరణువేడుతారు. వారికి అభయమిచ్చిన విష్ణువు భూదేవీ సమేతంగా శ్రీ కృష్ణ సత్యభామలుగా భూలోకంలో జన్మిస్తారు. నరకుని దురాగతాలు పెచ్చుమీరిన అనంతరం శ్రీకృష్ణుడు నరకుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. భార్య సత్యభామను వెంటతీసుకెళతాడు. అక్కడి ఇరు వర్గాలకు భీకర యుద్ధం జరుగుతుంది. చివరకు నరకుడి వరం కారణంగా తల్లి అయిన సత్యభామ చేతిలోనే మరణిస్తాడు. దీంతో అతడి చెరలో ఉన్న దేవమానవులకు విముక్తి దొరకుతుంది. నరకాసురుడు మరణించాడన్న ఆనందంలో ప్రజలు దీపాలు వెలిగించి, బాణాసంచా పేల్చి పండుగ చేసుకున్నారు. శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారమైన రామచంద్రుడు.. సీతను అపహరించిన రావణుడితో భీకర యుద్ధం చేస్తాడు. ఈ యుద్ధంలో రావణుడు మరణిస్తాడు. అప్పటికే రాముడి 14 ఏళ్ల వనవాసం ముగుస్తుంది. దీంతో రాముడు.. సీత,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా అయోధ్యకు తిరిగి వెళతాడు. అనంతరం రాముడు పట్టాభిషిక్తుడవుతాడు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఆనందంతో పండుగ జరుపుకున్నారు. గదిని ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళ అని పెద్దల ఉవాచ. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి.

# మనలోని చెడును నరకాలి



### మంచితో ముందుకు సాగాలి

తిరుపతి : నరకాసురుడు మంచి వంశం నుంచి వచ్చినవాడే. అతను విష్ణుమూర్తి కుమారుడని పురాణ గాథలు చెబుతున్నాయి. నరకాసురుడిలో కొన్ని చెడు ధోరణులు ఏర్పడ్డాయి. అతనికి మురాసురుడు అనే మిత్రుడున్నాడు. మురాసురుణ్ణి నరకుడు సేనానిగా చేసుకున్నాడు. వారిద్దరూ కలిసి ఎన్నో యుద్ధాలు చేశారు. వేలాది మందిని చంపారు. వారిద్దరినీ ఒకేసారి చంపడం కష్టం. కాబట్టి కృష్ణుడు మొదట మురాసురుణ్ణి చంపాడు. కృష్ణుడికి 'మురారి' అనే పేరు రావడానికి కారణం ఇదే! మురాసురుడికి మాయలు తెలుసు. వాటి వల్ల అతని ముందు యుద్ధంలో ఎవరూ నిలబడలేకపోయేవారు. మురాసురుడి వధ తరువాత నరకాసుర వధ తేలికయింది. నరకాసురుణ్ణి విడిచిపెట్టినా అతను పద్ధతుల్ని మార్చుకోడని కృష్ణుడికి తెలుసు. యుద్ధంలో నరకుణ్ణి మృత్యు ముఖానికి తీసుకువచ్చేసరికి, అతనికి జ్ఞానోదయం అయింది. అనవసరంగా చాలా చెడును మూట కట్టుకున్నానని అతను గ్రహించాడు. నువ్వు నన్ను చంపడం లేదు. నాలోని చెడును తొలగిస్తున్నావు. నాకు మంచే చేస్తున్నావు. ఈ విషయం అందరికీ తెలియాలి. నేను పోగు చేసుకున్న దోషాలు నాశనం అవుతున్న ఈ రోజును అందరూ పండుగ చేసుకోవాలి. ఈ రోజు నాకు ఒక కొత్త వెలుగును ఇచ్చింది. ఆ వెలుగు ప్రతి ఒక్కరూ పొందాలి అని కృష్ణుణ్ణి నరకాసురుడు కోరాడు. ఆ విధంగా ఆ రోజు దీపావళి పండుగ అయింది. ఈ రోజు దేశమంతా వెలుగులతో నిండిపోవాలి. ఆ వెలుగు మనలోని మలినాలను కాల్చెయ్యాలి. దానికోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. నేను నిన్ను చంపబోతు న్నాను అని నరకుడికి కృష్ణుడు చెప్పాడు. మనకు అలా చెప్పేవారు ఎవరూ ఉండరు. మనకు తెలియ కుండానే అది జరిగిపోవచ్చు. మృత్యువు మనల్ని ఎప్పుడు తీసుకుపోతుందో మనకు చెప్పదు. అది మనిషి రూపంలో రావచ్చు. మరణానికి కారణం బ్యాక్టీరియా, వైరస్ లేదా మనలోని జీవకణాలూ కావచ్చు. అప్పటి వరకూ ఎదురు చూడకుండా ఆత్మావలోకనం చేసుకోవాలి. మనలో విషం పోగు చేసుకుంటున్నామా లేదా దివ్యత్వాన్ని వికసింప జేసుకుంటున్నామా అనేది ఆలోచించాలి. ఎంపిక మన చేతిలోనే ఉంది. ప్రతి ఒక్కరికీ వారి జీవితాన్ని కొనసాగించడానికి కొన్ని ఎంపికలు ఉంటాయి. జీవితంలో ఎదురుదెబ్బలు తగిలే వరకూ ఎదురుచూడకుండా, అలాంటి పరిస్థితి రాకుండా మనల్ని మనం మలచుకోవడం సరైన ఎంపిక. కృష్ణుడు తనను తాను ఆ విధంగా మలచు కున్నాడు. కృష్ణుడి చేతిలో దెబ్బతినే పరిస్థితికి దారితీసే మార్గాలను నరకాసురుడు ఎంచుకున్నాడు. వారిలో ఒకరిని దేవుడిగా పూజిస్తాం. మరొకరిని రాక్షసుడిగా అసహ్యించుకుంటాం. అందుకే, సరైన మార్గంలో జీవితాన్ని మలచుకోవాలి. లేదంటే జీవితం తనదైన పద్ధతుల్లో మనల్ని మలుస్తుంది. ఈ వాస్తవాన్ని దీపావళి గుర్తు చేస్తుంది. మంచి పుట్టుక కలిగి ఉండి కూడా నరకుడు చెడ్డకు ప్రతినిధిగా మారాడు. మరణించే సమయంలో తన స్థితిని అతను గుర్తించాడు. అది ముందే గుర్తించేవారు మరింత ఉన్నతంగా జీవితాలను మలచుకోగలరు. నిర్దిష్టమైన రీతిలో తనను తాను మలచుకోవడానికి మనిషి ఎంతో శ్రమపడాలి. చాలామంది తమకు నిర్బంధాలైపోయిన విషయాలను జీవితపు చివరి క్షణాల వరకూ గ్రహించరు. ముందే వాటి గురించి తెలుసుకోగలిగితే జీవితాలను మెరుగుపరుచుకోవచ్చు. దానికోసం మనలో చైతన్యాన్ని వెలిగించుకోవాలి. ఈ పండుగ సందర్భంగా కాల్చి బూడిద చేయాల్సింది టపాకాయలను కాదు... మనలోని దోషాలనూ, లోపాలనూ! దీపావళి అందించే సందేశం ఇదే!

# ధరలతో కళతప్పుతున పండగలు

### బాణా సంచా ధరల మోత

హైదరాబాద్ : ధరల నేపథ్యంలో పండగలకు కళ తప్పింది. అన్ని పండగల్లాగే దీపావళి కూడా ఇంటికే పరిమితం కానుంది. బాణాసంచా కాల్చితేనే దీపావళి కాదు. అయితే దీపవాళి ప్రత్యేకతే వేరు. అయితే బాణాసంచా ధరలు కూడా విపరీతంగగా పెరిగాయి. దీపాలతో ఇల్లంతా వెలగించి కొత్త కాంతులను ఆహ్వానించడం ద్వారా పండగ జరుపుకోవాలి. అలాగే ధరలు దాడి చేస్తున్న వేళ కలసి పండగ జరుపుకోవాలని, బాణాసంచా కాల్చాలన్న ఆలోచన నుంచి బయటకు రావాలి. దీపావళి రోజు దీపాలు వెలిగించి, లక్ష్మీపూజలతో, ఇంటి పిండి వంటలకే ప్రాధాన్యం ఇస్తూ పండగ జరుపుకోవడం ఉత్తమం. ఏటా దీపావళి పర్వదినాన్ని పిల్లాపెద్దలు కసలి ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై మంచి గెలుపునకు చిహ్నంగా దీపాల పండుగను జరుపుకొంటారు. దీపాల పండుగ వేడుకలకు ప్రజలు ముందుగానే దీపాలు వెలిగించేందుకు సిద్ధం కావడం ఈ యేడాది విశేషంగా చెప్పుకోవాలి. తగంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు ప్రజలు దీపాలను వెలిగించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు మహిళలు ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో పరిమిత ఖర్చుతోనే ప్రజలు గ్రీన్ దీపావళి జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. పటాసులు కొనుగోలు చేయకుండా మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి ఆనందాన్ని అందరితో పంచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ధరల దెబ్బంతో వెలుగుల పండుగ దీపావళి కళతప్పుతోందన్న భావన రాకుండా దీపాలను వెలగించి పూజలలో భక్తిప్రపత్తులు చాటడం ముఖ్యం. అయితే తారాజువ్వల వెలుగులు, టపాసుల మోతలతో సందడిగా సాగాల్సిన పండుగ రోజు ఈసారి నిశబ్దంగా గడిచిపోనుందన్న భావన పిల్లల్లో ఉండడం సహజం. పర్యావరణహితం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఏటా పండుగకు వారం ముందునుంచే బాణాసంచా విక్రయాలతో సందడి ప్రారంభమవుతుంది. బాణాసంచా దుకాణాలకు అనుమతి పక్రియలో భాగంగా ఒక్కో దుకాణదారుడు రూ.30వేల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం. ఇక ఒక్కో దుకారణదారుడు సుమారు లక్ష నుంచి రూ.5లక్షల వరకు బాణసంచా కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అమ్మకాలు సాగుతాయా లేవా అన్న భయం ఉంది.

# కరువు మండలాలివే.. జాబితాను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

### తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశం

అమరావతి, అక్టోబర్ 30 (ఆర్ఎన్ఎ) : ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలిపింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నోటిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లాలోని నార్పల.. అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, తలుపుల.. అన్నమయ్య జిల్లాలోని గాలివీడు, చిన్నమండెం, సంబెపల్లె, టి.సుండుపల్లె, రాయచోటి, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, వీరబల్లె, తంబళ్లపల్లె, గుర్రంకొండ, కలపడ, పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కురుబలకోట, పెద్దతిప్ప సముద్రం, బి.కొత్తకోట, మదనపల్లె, నిమ్మనపల్లె.. చిత్తూరు జిల్లాలోని పెనుమూరు, యాదమర్రి, గుడిపాల మండలాలను తీవ్ర కరువు మండలాలుగా నోటిఫై చేశారు. రాప్తాడు.. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానిపల్లి, ధర్మవరం, నంబుల పులకుంట, గాండ్లపెంట, బుక్కపట్నం, రామగిరి, పరిగి.. చిత్తూరు జిల్లాలోని శ్రీరంగరాజపురం, చిత్తూరు, శాంతిపురం, రొంపిచర్ల, పూతలపట్టు, సోమల, పుంగనూరు, పలమనేరు, బైరెడ్డిపల్లె, వెంకటగిరికోట, గుడుపల్లె, కుప్పం, రామకుప్పం మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు.

# బౌద్ధ మతంలో విభిన్నంగా దీపావళి


### దీపాల వరుసతో భిక్షులకు స్వాగతం

అమరావతి : దీపావళికి ఒక్కోచోట ఒక్కో విధమైన కథ ప్రచారంలో ఉంది. అలాగే బౌద్ధంలోనూ ఓ కత ప్రచారంలో ఉంది. ప్రతి ఆషాఢ మాసంలో బౌద్ధ భిక్షువులకు వర్షావాసం ప్రారంభ మవుతుంది. ఆ కాలంలో మూడు నెలల పాటు భిక్షువులు ప్రజల వద్దకు భిక్ష కోసం వెళ్ళరు. అడవుల్లో, గుహల్లో ఉండి... దొరికింది తింటూ, ధ్యానంలో, విద్యలో ప్రత్యేక స్వయం శిక్షణ సాగిస్తారు. ఇలా వర్షావాసం పూర్తి చేసి, ఆశ్వయుజ మాసంలో తిరిగి గ్రామాలకు బయలుదేరుతారు. గ్రామాలకు వచ్చే భిక్షువులకు దారి పొడవునా దీపాలతో ప్రజలు స్వాగతం పలుకుతారు. అదే దీపావళిగా, బౌద్ధుల ధర్మ దీపావళిగా ప్రసిద్ధం చెందింది. బౌద్ధులు మరణాన్ని నిర్వాణం అంటారు. నిర్వాణం అంటే దీపం ఆరిపోవడం. ప్రమిదలోని నూనె, వత్తీ పూర్తిగా మండిన తరువాత ఇక దీపం వెలుగదు. అదే నూనె, అదే వత్తి ఇక ఉండవు. అంటే... అదే దీపాన్ని ఇక ఎప్పటికీ వెలిగించలేం. మనిషి నిర్వాణం తరువాత కూడా అంతే! ఇలా అనిత్యత్వాన్నీ, అనాత్మవాదాన్నీ దీపంతో పోల్చి చెబుతుంది బౌద్ధం. మరణించిన వ్యక్తి తల దగ్గర దీపం ఉంచే సంప్రదాయం బౌద్ధ భిక్షువుల నిర్వాణం నుంచి పుట్టినదే! స్తూపాల మీద దీపాలు ఉంచే ఆచారం కూడా దాన్నుంచి వచ్చిందే! అందుకే మరణాన్ని దీపం ఆరడంతో పోలుస్తాం. మనుషులు చీకటి నుంచి వెలుగులోకి, వెలుగు నుంచి వెలుగులోకి నడవాలని అంటుంది బౌద్ధం. చీకటి నుంచి వెలుగులోకి నడవడం అంటే అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు పయనించడం అని అర్థం. వెలుగు నుంచి వెలుగులోకి' అంటే 'విజ్ఞానం నుంచి శీలం వైపు పయనించడం' అని అర్థం. ఇలా మనిషికి శీలం, విజ్ఞానం ఈ రెండూ కలిసి ఉంటేనే పరిపూర్ణత. వేల ఏళ్ల క్రితమే బౌద్ధంలో దీప పూజ మొదలయింది. బౌద్ధ స్తూపాల దగ్గర, బౌద్ధ ఆరామాల్లో వందలాది దీపాలు వెలిగించేవారు. బౌద్ధ ధర్మోపన్యాసాలు, దాన కార్యక్రమాలు జరిగే ప్రదేశాలను దీపాలతో నింపేవారు.

# నేడు హారతులు..లక్ష్మీ పూజలు

### నోములు, వ్రతాలకు నేడే ముఖ్యం

యాదాద్రి భువనగిరి : చతుర్దశి నాడు వేకువజామునే తైలాభ్యంగన స్నానం చేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. అంతేకాదు, నువ్వుల నూనెలో లక్ష్మీ కళలు ఆవహించి ఉంటాయి. చతుర్దశి తెల్లవారు జామున నువ్వులతో తలంటుకొని తలస్నానం చేస్తే లక్ష్మీప్రదం. నరక దుర్గతి నుంచి విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ప్రదోషకాలంలో దీపారాధన చేయాలి. ఈ దీపాలు లక్ష్మీకటాక్షం కలిగించడంతోపాటు పితృదేవతలకు నరకబాధను విముక్తిచేస్తాయని నమ్మకం.దీపావళి నాడు హారతులు ప్రధానమైన వేడుక. పుట్టింటికి వచ్చిన ఆడకూతుళ్లు ఇంట్లో ఉన్న మగవాళ్లందరికీ హారతులు ఇస్తారు. సంప్రదాయబద్ధంగా కొనసాగే ఈ పక్రియ గురువారం సూర్యోదయానికి ముందుచేసుకోవాలని సిద్ధాంతులు సెలవిస్తున్నారు. సూర్యోదయానికి ముందు కుదరని పక్షంలో, వర్జ్యం వెళ్లిపోయిన తర్వాత ఇవ్వొచ్చు. ఏటా అమావాస్య నాడు వచ్చే ఈ పండుగ ఈసారి ఒకేరోజు జరుపుకోనున్నారు. అమావాస్య తిథి గురువారం పరివ్యాప్తమై ఉన్నందున గురువారం ఉదయం హారతులు, సాయంతరం లక్ష్మీపూజలుఉ చేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో హారతులు, లక్ష్మీపూజలు ఒకేరోజు చేసుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశి, అమావాస్య తిథులు కలిసి వచ్చాయి. రాత్రంతా అమావాస్య తిథి పరివ్యాప్తమై ఉండటంతో దీపావళి గురువారమే చేసుకోవాలి. నోముల విషయంలోనూ పండితులు పలు సూచనలు చేస్తున్నారు. దీపావళి పండుగ విశేషాలలో ముఖ్యమైంది లక్ష్మీపూజలు. వ్యాపారస్తులంతా దీపావళి సాయంత్రం లక్ష్మీదేవికి పూజలు చేసి, కొత్త ఖాతా పుస్తకాలు ప్రారంభిస్తారు. ఒక రకంగా చెప్పాలంటే లక్ష్మీపూజలతోనే కొత్త ఆర్థిక సంవత్సరాన్ని మొదలుపెడతారు. రాత్రిపూట అమావాస్య తిథి ఉన్నప్పుడే లక్ష్మీ పూజలు చేసుకోవాలని పండితులు చెప్తున్నారు. గురువారం సాయంత్రం లక్ష్మీపూజలు చేసుకోవాలని సూచిస్తున్నారు.



ఆధ్యాత్మికం

# 118 కేజీల గంజాయి పట్టివేత..

## - రెండు ఆటోలు స్వాధీనం.. - ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.. పరారీలో ఒకరు



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** ఒరిస్సా కలిమెల నుంచి హైదరాబాద్ కు ఆటోలో అక్రమంగా తరలి వెళ్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నట్లు వివరాల్లోకి వెళితే..వి.బి. కమలాసన్ రెడ్డి ఐపీఎస్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తెలిపారు. ఒరిస్సా కలిమెళ్ళ నుంచి హైదరాబాద్ కు రెండు ఆటోలో గంజాయి వెళుతుందని సమాచారం మేరకు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎక్సైజ్ పోలీసులు కలిసి ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చినటువంటి రెండు ఆటల్లో తనిఖీలు నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని వేయగా 118 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు రెండు ఆటో లను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారయ్యాడని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. పట్టుకున్న గంజాయి, వాహనాల విలువ కలిపి రూ. 31.50 లక్షలు గా ఉంటుందని ఎక్సైజ్ సూపర్ డెంట్ కరమ్ చందు తెలిపారు. అరెస్టు కాబడిన వ్యక్తుల్లో హైదరాబాద్‌కు చెందిన కనిగల స్వాతిక్, మణుగూరుకు చెందిన గుంజు ఆమోస్ ను అరెస్టు చేయగా, సపావత్ వెంకన్న పరారీ లో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, రమేష్ పాల్గొన్నారు.

# ఖని నారాయణ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు





**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో జిఎం గోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని అధ్యక్షతనలో ముందస్తు దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు అని వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని అన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని అన్నారు. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది అని అన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని అన్నారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి. దీన్ని నరక చతుర్దశి జరుపుకుంటారు అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ-ఛాంప్స్ కోఆర్డినేటర్ శ్రావణి మాట్లాడుతూ పురాణ కథనం ప్రకారం భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు అని, వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు అని, నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు అని, వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ ఆనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడి మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అన్ని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం"తో ముగుస్తుంది అని అన్నారు. అనంతరం పాఠశాలలోని చిన్నారులు వారి తల్లిదండ్రులు దీపాలు వెలిగించి కన్నుల పండుగగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజినీతో పాటుగా ఈ-ఛాంప్స్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ లు సౌభాగ్య, రమాదేవి, సాఫ్ట్ స్కిల్స్ ఇంచార్జ్ ఇమ్రాన్, విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఛాంబర్ అభివృద్ధికి సహకరిస్తాం

**-నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి భరోసా**

**-అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్‌కు సత్కారం**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** చాంబర్ ఆఫ్ కామర్స్‌తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు భరోసా ఇచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్ తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛాంబర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచు కుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.

## సకాలంలో సర్వేను పూర్తి చేయాలి: జడ్పీ సీఈఓ నరేందర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటిటి కుటుంబ సర్వేను పగడ్బందిగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా ఫరిషత్ సీఈఓ నరేందర్ అన్నారు. పెద్దపల్లి మండల ప్రజా ఫరిషత్ సమావేశ మందిరంలో ఎన్యూమరేషన్ లు మరియు సూపర్ వైజర్ ల శిక్షణ కార్యక్రమం లో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామం లో నివాసం వుండే ప్రతి కుటుంబంను పరిగనలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల విషయాల పై సంపూర్ణ సర్వే చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో గంగయ్య, తహసీల్దార్ రాజకుమార్, ఎంపీడీఓలు బి. శ్రీనివాస్ గౌడ్ , కె. శ్రీనివాస్, ఎంఈవో సురేందర్ కుమార్, ఏవో అలివేణి, ఎంపీవో ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ కే ప్రవాస భారతీయుల మద్దతు



**ధర్మపురి అక్టోబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** ట్రంప్ కే ప్రవాస భారతీయుల సంపూర్ణ మద్దతు ను తెలుపుతున్నామని అమెరికన్ హిందూ కోయలేషన్ జార్జియా శాఖ ప్రతినిధులు తెలిపారు. నవంబర్ 5న జరుగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ కే తమ సంపూర్ణ మద్దతు ను తెలుపుతున్నామని అమెరికన్ హిందూ కోయలేషన్ జార్జియా శాఖ ప్రతినిధులు డా.శోభ, రామడుగు శివకుమార్, రితేష్ దేశాయ్, లత, అభయ్, అరవింద్, సూరిందర్, సంజయ్ కేతాన్ స్పష్టం చేశారు. ఈమేరకు జార్జియా రాష్ట్రం, అట్లాంటా లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న డోనాల్డ్ ట్రంప్ ను కలిసి రిపబ్లిక్ పార్టీకి తమ మద్దతును ప్రకటించారు. అంతేకాకుండా తమ సంస్థ అమెరికాలోని ప్రతీ రాష్ట్రంలోనూ ట్రంప్ గెలుపుకోసం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా అక్రమ వలసల ద్వారా అమెరికా మరో యూరప్ కాకూడదంటే రిపబ్లికన్ పార్టీ గెలుపు ఆవశ్యకమని పేర్కొన్నారు. హిందువులందరూ స్వేచ్ఛగా ఉండాలంటే రిపబ్లికన్లు మాత్రమే తమకు అండగా ఉంటారని వారు తెలిపారు. అమెరికా ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను అధిగమించడంతో పాటు దేశ రక్షణ పటిష్టంగా ఉండాలంటే అమెరికాలోని ప్రతీ హిందువు ట్రంప్ కే ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జార్జియా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ప్రవాస భారతీయులతో మాట్లాడుతూ అమెరికా భారతదేశం తో సత్సంబంధాలు తమ ప్రభుత్వం ఏర్పడ్డాక మరింత మెరుగుపడతాయని, సంయుక్తంగా రెండు దేశాలు కలిసి చైనాని ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నదమైందని ట్రంప్ తెలిపారు. భారతీయ సంతతి ప్రజల నుండి క్రమంగా మద్దతు పెరుగుతోందని ట్రంప్ అన్నారు. అక్రమ వలసలతో అమెరికా వచ్చిన భారతీయ ఉద్యోగులకు గ్రీన్ కార్డులు జారీ కాలేకపోతున్నాయని, ప్రభుత్వ అధికారులు కేవలం అక్రమ వలసదారుల ఫైళ్లు మాత్రమే ముందు క్లియర్ చేస్తుండటంతో భారత టెక్కీలకు కష్టాలు తప్పడం లేదని ట్రంప్ తో ప్రవాస భారతీయులు మొరపెట్టుకున్నారు. రిపబ్లిక్ పార్టీ అధికారం చేపట్టాక ఈ వైఖరిలో మార్పు ఉంటుందని ట్రంప్ భరోసా ఇచ్చినట్లు అమెరికన్ హిందూ కోయలేషన్ జార్జియా శాఖ ప్రతినిధులు తెలిపారు.

# శాస్త్రవేత్త, ఎన్నారై చింతం నరేందర్‌ను సన్మానించిన క్రీడాకారులు..



**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ శాస్త్రవేత్త , ఎన్నారై , మహా ఏఐ సీఈవో, తిమ్మాపూర్ మండలం మక్తపల్లి వాస్తవ్యులు చింతం నరేందర్ ను తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో రేణికుంట క్రికెట్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మండలంలో క్రీడా మైదానం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలియజేసి, క్రికెట్ క్రీడాకారులకు కిట్స్ అందించాలని చింతం నరేందర్‌ను కోరారు. ఎంతోమంది యువకులు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని వారి ఉపాధి కోసం ఏదైనా మార్గం చూపడానికి కృషి చేయాలని చింతం నరేందర్‌కు విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులు తెలియజేసిన విషయాలకు చింతం నరేందర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బోయిని హరీష్, గంట రమేష్, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తనగుల గ్రామంలో వైద్య శిబిరం..




**జమ్మికుంట,(ది క్రైమ్ న్యూస్):** మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగినది. ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నామునాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. గ్రామమస్తులకి మలేరియా, డెంగీ మరియు చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పినారు. అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల గురించి అవగహన కల్పించి, అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగినది. అంతేగాకుండా వారికి ఆహార అలవాట్ల గురించి అవగాహన కల్పించనైనది. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించిన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమము చేపట్టి దోమల లార్వా లను నిర్ములించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం మణెమ్మ, సంపూర్ణ, పుష్పలత ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేపై శిక్షణ కార్యక్రమం



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక ఎంపీడీవో వి.వరలక్ష్మి ఆధ్వర్యంలో వచ్చే నెల 6నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి సర్వేపైశిక్షణకార్యక్రమాన్నినిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలో నూట యాభై కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబానికి సంబంధించి సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వేపై సమాచారం సేకరించడానికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోశిక్షణకలెక్టర్‌జాదవ్,మండలతహశీల్దార్,ఎంపీఓ,ట్రైలర్స్,అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# మొదటి రోజు ఆలయ అద్దాల మండపంలో లక్ష్మి పూజ కార్యక్రమాలు



**ధర్మపురి అక్టోబర్ 30, (ది క్రైమ్ న్యూస్ ):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మొదటి రోజు ప్రధాన దేవాలయంలో గల అద్దాలమండపంలో లక్ష్మి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీసూక్తంతో, పురుషసూక్తంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ఇఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థానం ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# నేను ఎవరి భూమిని కబ్జా చేయలేదు

## - మాభూమిని ఎలాంటి హక్కులు లేని వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారు: గొట్టే హర్షవర్ధన్..

**జమ్మికుంట అక్టోబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గొట్టే హర్షవర్ధన్ మీడియాతో మాట్లాడారు. రావుల శ్రీధర్, రావుల కవిత అను వారు పోలీస్ కోటర్స్ ఎదురుగా కొత్తపల్లిలో గల సర్వే నెం 467/14, భూమిని దాదాపు 43 సం,,రాల క్రితం ప్రభుత్వం వారు హుజురాబాద్ తాసిల్దార్ కార్యాలయం నుండి భూమి లేని నిరుపేద స్కీమ్ క్రింద నా యొక్క తండ్రి గోవర్ధన్ మరియు బాబాయిలు గొట్టె శంకరయ్య, గొట్టె అనంతం మొదలగు మా కుటుంబ సభ్యుల 10 మందికి గృహ నిర్మాణం కొరకు ఒక్కొక్కరికి 0-02 గు?ల చొప్పున మంజూరి చేసి కబ్జా పట్టాలు జారీ చేసిన రోజు నుండి గృహ నిర్మాణం చేసుకొని అప్పటి గ్రామ పంచాయితి రశీదులు పొంది 40 సం?రాల నుండి ఇప్పటి వరకు జారీ చేసిన కుటుంబ సభ్యులతో కబ్జా కలిగి జీవిస్తున్నాము. మాకు ఇచ్చిన భూమిని కొందర వ్యక్తులు ఎలాంటి హక్కులు లేకుండా కబ్జా చేయడానికి ప్రయత్నించినారు. మా కుటుంబ సభ్యుల వ్యక్తుల ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు మంచిగా లేనందున ఇందులోనుండి సుమారు 0-02 గు?ల భూమిని సర్దన ఎల్లమ్మకు సాదాబైనామా ద్వారా గత 30 సంరాల క్రితం మా నాయన్మకు సంబందించిన గృహ నిర్మాణంతో విక్రయించినాము. సర్దన ఎల్లమ్మ యోగక్షేమములు చూసుకుంటున్న తన కుమారుడైన సర్దన రవీందర్ కు గిఫ్ట్ చేయడమైనది. అట్టి భూమిని రావుల శ్రీధర్, రావుల కవిత, రావుల శివ ఆమె యొక్క కుటుంబ సభ్యులు అట్టి భూమి పై కన్ను వేసి, భూమి పైకి రాగా వారిపైన సర్దన రవీందర్, హుజురాబాద్ జూనియర్ సివిల్ కోర్టులో స్టే ఆర్డర్ పొందియున్నారు. రావుల శ్రీధర్, రావుల కవిత, కుటుంబ సభ్యులు చేస్తున్నటువంటి ఆరోపణలు అవాస్తము. ఎందుకనగా రావుల కవిత ఆమె భర్త రావుల శ్రీధర్ వారిపైన వేసిన హుజురాబాద్ కోర్టులో లాయర్ను నియమించుకొని ఎలాంటి సరియైన ఆర్డర్ లేకుండా సర్దన రవీందర్ పై కబ్జా చేసిండు అనడం అవాస్తం. ఆరోపణలు చేయడం సర్దన రవీందర్ యొక్క పరువు తీసే విధంగా నిందలు వేస్తున్నారు. నేను ఎవరి భూమిని కబ్జా చేయలేదు గతములో అనగా 2019 సం?లో రావుల శ్రీధర్, రావుల కవిత, రావుల శివ మా భూమిపై కన్ను వేసి మా



యొక్క రేకుల షేడ్డును అర్ధరాత్రి అక్రమంగా చొరబడి మీది పై కప్పును కూలగొట్టినారు. ఈ విషయముపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఎస్.సి, ఎస్.టి కేసు కూడా నమోదు అయిన క్రమములో నష్టపరిహారం రూ? 10,000/- ఇస్తు, ఇక నుండి మీ భూమిలోకి నేను రాను రావుల సుశీల, రావుల కవిత, రావుల శ్రీధర్ కుటుంబ సభ్యులు వ్రాత పూర్వకంగా వ్రాసి ఇచ్చినారు అని అన్నారు. తిరిగి ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు.

# ఐటిఐ వాకర్స్ అసోసియేషన ఆధ్వర్యంలో పులిహొార పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తాలో పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు సమక్షంలో పేద ప్రజలకు పులిహొార పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మణరావు మాట్లాడుతూ వాకర్ అసోసియేషన్ ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల అభినందనలు తెలియజేస్తూ వాకర్స్ అసోసియేషన్ కు ఎప్పుడు తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. అనంతరం అసోసియేషన్ వాకర్ ఇన్టర్ నేషనల్ జిల్లా కోఆర్డినేటర్ ఆన్నెడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దేశ భద్రతకై పనిచేసే సైనికుల తరువాత పోలీసు డిపార్ట్మెంట్ వారే ప్రభుత్వ భద్రతకై విధి నిర్వహణలో ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ముందు ముందు అసోసియేషన్ తరపున చాలా చేస్తుంటామని తెలియచేశారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ మా



అసోసియేషన్ తరపున ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు కొందరు ఇల్లు కాలిపోయిన వారికి వేసవి కాలంలో చలివేంద్రములకు ఆర్థిక సహాయము చేశామని ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలలో మేము ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ రాజమల్లు, కార్యవర్గ సభ్యులు వివి రమణ, వి నరేందర్, వి. దశరథం, ఎస్డి అతీఫ్, సభ్యులు జి శంకరయ్య , కే మృత్యుంజయం, దూడం కనుకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లి నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా వేగోళపు అంజయ్య గౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం నాగేపల్లి గ్రామ నూతన ఆలయకమిటీ చైర్మన్ గా వేగోళపు అంజయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎర్రం శంకర్,గొల్లపెల్లి రాజమల్లు, ప్రధానకార్యదర్శి లుగా పోలు మదుకర్, నాడెం శ్రీనివాస్, కార్యదర్శి గా పొన్నం రమాదేవి, కోశాధికారిగా బాద్రపు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మాటేటి మహేష్,బొల్లంపెల్లి మల్లయ్య, చింతం మహేందర్, మొల్లు రాజు, వేగోళపు రాయమల్లు, తీగల సది, మట్ట ప్రశాంత్,గద్దల కుమార్,మాచిడి వెంకన్న, మాదాసి భద్రయ్య,తీగల పెద్ద లింగయ్య,వేగోళపు సమ్మయ్య లను ఎంపికయ్యారు. నూతనంగా



ఎన్నికయిన కార్యవర్గం వెంకటేశ్వర స్వామి దేవాలయం పనులను పూర్తి చేయడంతో పాటు హనుమాన్ దేవాలయం, పోచమ్మ దేవాలయాల అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మానించారు. నూతన కార్యవర్గాన్ని మాజీ సర్పంచ్ లు ఎల్లె రాంమ్మూర్తి, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, సట్ల రాజ్ కుమార్, తదితరులు అభినందించారు.

# ఏపీలో వెలువడిన గ్రూపు.2 మెయిన్స్ పరీక్ష జనవరి 5న పరీక్ష నిర్వహణ

**అమరావతి, (ది క్రైమ్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష తేదీని ప్రకటించింది. జనవరి 5న గ్రూప్-2 మెయిన్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరీక్ష నిర్వహణ ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. లక్ష మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. డీఎస్సీ, ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదీని ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీని విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం నవంబర్ 2న ఫలితాలను ప్రకటించే అవకాశాలున్నాయి. నవంబర్ మొదటివారంలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సన్నహాలు చేస్తుంది.

# నూతనంగా విధులలో చేరిన మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కే. సురేష్ సన్మానం

## - సన్మానించిన రామగిరి తహశీల్దార్ బి. రాంచందర్ రావు



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి నూతనముగా విధులలో చేరిన కే. సురేష్ రామగిరి తహశీల్దార్ కార్యాలయము ని సందర్శించి కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకొని రామగిరి మండలము గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యల పై కార్యాలయమునకు వచ్చే రైతులకు ప్రజలకు త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యే విధముగా చూడాలని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కే. సురేష్ పలు సూచనలు చేసినారు. మొదటి సారిగా కార్యాలయమునకు వచ్చిన మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కే. సురేష్ ని రామగిరి తహశీల్దార్ బి. రాంచందర్ రావు కార్యాలయ సిబ్బంది శాలువా తో సన్మానిచారు. ఇట్టి కార్యక్రమములో తహశీల్దార్ బి. రాంచందర్ రావు, నాయబ్ తహశీల్దార్ వై. మానస కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జమ్మికుంట సిఐ వరగంటి రవి



**జమ్మికుంట అక్టోబర్ 30(ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట సిఐ వరగంటి రవి బస్టాండ్ లో ఆవరణలోని ప్రయాణికుల కు పలు సూచనలు చేశారు. మహిళలు ప్రయాణాలు చేసేటప్పుడు చుట్టుపక్కల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పండుగ వేళలో బస్సులు రద్దీగా ఉంటాయి కాబట్టి ఇదే అదునుగా చేసుకొని దొంగలు, దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సెల్ ఫోన్లు అపరిచిత వ్యక్తులకు తమ ఫోన్ ఇవ్వడం కానీ, ఫోన్లో ఓటిపి అడిగిన వారికి చెప్పడం కానీ లాంటివి చేయవద్దని సూచించారు.

# పెద్దపల్లి ప్రాంత అభివృద్ధే మా లక్ష్యం

## - పట్టణ సుందరికరణలో అందరూ భాగస్వామ్యులు కావాలి
## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ప్రాంత అభివృద్దే మా ప్రధాన లక్ష్యమని పట్టణ సుందరికరణలో అందరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 29,32 వార్డులల్లో బుధవారం టి యు ఎఫ్ ఐ డి సి ప్యాకేజి నెంబర్ 02 ద్వారా 33,50,000 /- రూపాయల నిధులతో సి.సి రోడ్లు, సి. సి డ్రైనేజీల నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు మరియు కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మానవ హక్కులు - చట్టాల పై అవగాహన



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదూరి మణి అధ్యక్షతన బుధవారం అంగన్వాడి టీచర్లకు మానవ హక్కులు-మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయించి పనిచేస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కులను దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సదస్సు లో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మరికొంత మందికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, వినియోగదారుల హక్కు చట్టం పోక్సో చట్టం, పోలీస్ చట్టం బాల్య వివాహాలు మొదలగు చట్టాలపై అవగాహన కల్పించి, నూతన చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు.అనంతరం అంగన్వాడి టీచర్లు హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ కె.బిజాన్ బి, ఖానాపురం, గన్నవరం, గొల్లపుడి, పాలడుగు, గోల్లెనపాడు, రెబ్బవరం అష్టగుర్తి, కొండకొడిమ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్‌కు అయిత రాధాకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు

## - టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్

**జమ్మికుంట అక్టోబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అయిత రాధాకృష్ణకు టిడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే రాధాకృష్ణ అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్)బాధ్యత వహించదు. అతనిపై చర్యలకు చట్టాన్ని ఆశ్రయించవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్సై ఎం.డి. గౌస్ ఖాన్

## ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ సీసీఎస్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన ఏఎస్సై మహమ్మద్ గౌస్ ఖాన్, 41 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై గౌస్ ఖాన్ కి అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి సంక్షేమం కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘం బలోపేతానికి
# రైతులు తమవంతు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని కరీంనగర్ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ కొండూరు రావిందర్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... సహకార సంఘ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించి కరీంనగర్ సహకార సంఘానికి దశా దిశను చూపించినటువంటి వ్యక్తి , బ్యాంకును లాభాల బాటలో నడిపించినటువంటి వ్యక్తి, ఎన్నో సేవలను ఈ యొక్క సహకార సంఘానికి తృణీకరించిన గొప్ప మనసున్న వ్యక్తి కే డి సి సి బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అని కొనియాడారు. అంకితభావం ఉంటే ఏ బ్యాంకునైనా, ఏ సంస్థనైనా అభివృద్ధి పథంలో, లాభాల బాటలో నడిపించవచ్చని లీడర్ బాగుంటే ఫాలోవర్స్ కూడా బాగుంటారని, బ్యాంకు సంస్థ పట్ల అవగాహన ఉండి పెట్రోల్ బంక్ మూతపడ్డ కూడా నిరుత్సాహపడకుండా హోం మంత్రితో చాలాసార్లు సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వంతో పోరాటం చేసి బంకులను మళ్లీ ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి రవీందర్ రావు అని అన్నారు. కాబట్టి సభ్యులందరూ పెట్రోల్ బంకును ఉపయోగించుకుని బ్యాంకును లాభాల బాటలో నడిపించాలని కోరారు.సహకార సంఘం బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ.....గతంలోనే సహకార సంఘాల ఆద్వర్యంలో బంకులు ప్రారంభమైనప్పటికీ ఈ బంకు మాత్రం సంవత్సరకాలం పాటు ప్రారంభానికి నోచుకోలేదని, సంఘంలోని సభ్యుల సౌకర్యార్థం లాకర్లు, స్ట్రాంగ్ రూంలు,బంకులు,ఈ సేవ లాంటి 26రకాల సేవలతో కూడిన కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని కొత్తగా ఈమద్యనే సభ్యులందరికీ, ఈ సహకార సంఘం పరిధిలోని వారికి సమాజ సేవలో బాగంగా సంఘం తరుపున ఆరోగ్య సేవలు అందించేందుకు ఎమ్ స్వచ్ఛ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఏ ప్రభుత్వం ఉన్న సమాజానికి ఆరోగ్యం విద్య అనేది అవసరమని ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఆలోచనతోనే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టామని, సంఘంలో అప్పు తీసుకున్న ప్రతి ఒక్కరు సంఘానికి యజమానులేదని సభ్యులకు ఇది నాది అనే భావన కూడా ఉండాలని గుర్తు చేశారు.త్వరలో సమీప మండలమైన గన్నేరువరం లో సభ్యుల సౌకర్యార్థం సంఘాన్ని ఏర్పాటు చేసి సంఘాలను పెంచుకునే విధంగా ప్రయత్నాలు చేస్తామని కావున అందరు సభ్యులు సంఘం ఎటువంటి ఆటంకాలు లేకుండా నడవడాని తమ పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి,పొరండ్ల సంఘం చైర్మన్ స్వామి రెడ్డి,గట్టు దుద్దెనపెల్లి చైర్మన్ అనభేరి రాదా కిషన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, పొలంపెల్లి మాజి ఎంపిటిసి బండారి రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చిరంజీవి, ఆశిక్ పాషాతోపాటు సింగిల్ విండో అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను పక్కాగా చేయాలి

## - డిఎల్ పివో సతీష్ కుమార్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను పక్కాగా చేయాలని రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక యందు సర్వేలో పాల్గొననున్న "సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులసర్వే "కు సంభందించి సూపర్వైజర్లు, ఎన్యూమారేటర్స్ కు మాస్టర్ ట్రైనర్ డిఎల్ పివో సతీష్ కుమార్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణా కార్యక్రమాన్ని మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కే సురేష్ పాల్గొని తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా చేయాలని సర్వేలో ప్రజల నుంచి తీసుకోవాల్సిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన ఉండాలన్నారు. "సర్వే నవంబరులో ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులం వంటి వివరాలను సర్వే ద్వారా సేకరించాలి. ప్రజల జీవనస్థితి, ఇతర పరిస్థితులను అంచనా వేసేందుకు సర్కారు ఈ సర్వే చేపడుతోంది. ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలను గుర్తించడమే లక్ష్యం. వివరాల నమోదును అత్యంత పారదర్శకంగా చేపట్టాలి. వివరాలు గోప్యంగా ఉంచాలి. తేదీలను ప్రకటించగానే ప్రక్రియ ప్రారంభించాలి. వివరాలు తీసుకోవడం పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలి. సూపర్వైజర్లు సర్వే సాఫీగా పూర్తయ్యేందుకు చొరవ చూపాలి."అని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో రామగిరి ఎంపీడీఓ శైలజరాణి, రామగిరి తహసీల్దార్ రామచంద్ర రావు , ఎంపీవో ఉమేష్, ఏఈపిఆర్ వరలక్ష్మి, ఎమ్ఏవో శ్రీకాంత్,ఈసీ లక్ష్మణ్, ఐసీడ్స్ సూపెర్వైజర్స్ అనిత, శారద, ఏపీఎం స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, ఆషా వర్కర్స్ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగేపల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా వేగోలపు శ్రీనివాస్ గౌడ్





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** నాగేపల్లి గ్రామ ఆలయకమిటీ చైర్మన్ గా వేగోలపు శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా పూదరి సత్యనారాయణ గౌడ్, కొండవేన ఓదెలు యాదవ్, గౌరవ సలహాదారులుగా నాడెం లింగయ్య, పొన్నం రామన్న, వేగోలపు భాను గౌడ్, పొన్నం కొమురయ్య గౌడ్, వేగోలపు శ్రీనివాస్ గౌడ్(టెంట్), నస్పూరి రాయమల్లు, ఉపాధ్యక్షులుగా మట్ట రాజు, గద్దల శంకర్, ప్రధానకార్యదర్శిగా కొండవేన ప్రభాకర్, కార్యదర్శులుగా గండి సత్యనారాయణ గౌడ్, వేగోలపు క్రాంతిగౌడ్, కోశాధికారిగా వేగోలపు రాజబాబు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మాచిడి లచ్చన్న గౌడ్, మల్యాల బాపు గౌడ్, మట్ట ఓదెలు, ఎరుకల శ్రీనివాస్, కారుపాకల బాలయ్య, పోలు సంతోష్ పటేల్, కాట అనిల్ గౌడ్, శ్రీపతి శ్రావణ్ గౌడ్, బండి మొగిలి, మల్యాల సారయ్య గౌడ్, తాళ్లపల్లి రాజు గౌడ్, మట్ట కనుకేష్, శేగర్ల సంపత్, ధర్మల శంకర్, దొమ్మటి కిరణ్, కొండవేన సమ్మయ్య, గుర్రాల దిలీప్, పొన్నం రవి, వేగోలపు అనిల్ గౌడ్, గద్దల ఓదెలు, రెవెల్లి రాజ్ కుమార్, పొన్నం శ్రీధర్ గౌడ్, పోలు రమేష్ లు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికయిన కార్యవర్గం ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు హనుమాన్ దేవాలయం, పోచమ్మ దేవాలయాల అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మానించారు. నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు అభినందించారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు అస్వస్థత

## -కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ముత్తారం.అక్టోబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కారణంగానే 53 మంది విద్యార్థులకు విపరీతమైన దగ్గు వచ్చి అస్వస్థతకు గురయ్యారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కస్తూర్భా విద్యాలయం పక్కన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వలన మూడు రోజుల క్రితం ఆ డంపింగ్ యార్డ్లోని చెత్తా చెదారానికి నిప్పంటించడం వలన దట్టమైన పొగలు వ్యాప్తి చెంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తక్షణమే స్పందించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పిల్లలను పంపించి మెరుగైన చికిత్స చేయించారని, ఇందులో ముగ్గురు విద్యార్థులకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్, హైదరాబాద్ ఆస్పత్రికి పంపించారని తెలిపారు.అయితే గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైతే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాత్రం డంపింగ్ యార్డ్ విషయాన్ని కప్పి పుచ్చుతూ మంత్రి శ్రీధర్ బాబుపై ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని అన్నారు.పిల్లలు చదువుకునే ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దనే విషయం కూడా తెలియకుండా గత పాలకులు అసమర్ధ పాలనను కొనసాగించారని, గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఇప్పుడు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దీనిపై మంత్రి వెంటనే స్పందించి డంపింగ్ యార్డు తరలించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థను ఏనాడూ పట్టించుకున్న పాపన పోని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కొల్పోగానే మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు.మంథనిలో పుట్ట మధూకర్ కల్లబొల్లి మాటలతో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని,దీన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని,మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేస్తే ప్రజలే ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 10 కోట్ల పార్టీ సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి

- ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ బిజెపి
- మెంబర్షిప్, క్రియాశీల సభ్యత్వ ప్రోగ్రామ్‌లను విజయవంతంగా పూర్తి చేయాలి
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్





**కరీంనగర్ టౌన్, అక్టోబర్30(ది క్రైమ్ న్యూస్):** 10 కోట్ల పార్టీ సభ్యులు కలిగి, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ నేడు అవతరించిందని, ఇదంతా పార్టీ క్యాడర్ శ్రమతోనే సాధ్యమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం క్రియా శీల సభ్యత్వ కార్యాశాల ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను పార్టీ నాయకులు కార్యకర్తలు సక్సెస్ చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా ఆఫ్లైన్ ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా అర్హత సాధించడానికి 100 మంది నూతన సభ్యులను కచ్చితంగా చేర్పించినప్పుడే ప్రతి ఒక్కరికి ఆక్టివ్ మెంబర్ ఎలిజిబులిటీ వస్తుందన్నారు. అందుకోసమే క్రియాశీలక సభ్యత్వ నమోదు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేసి, తగిన అర్హత సాధించుకోవాలన్నారు. క్రియాశీలక సభ్యత్వానికి అవసరమైన సంఖ్య కంటే అత్యధికంగా 500కు పైగా నూతన సభ్యత్వాలు చేయించిన పలువురు నాయకులు కార్యకర్తలను బిజెపి జిల్లా శాఖ ఈ సందర్భంగా అభినందించి , సన్మానించింది. అలాగే మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసిన పలు మండల శాఖలను అభినందించారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసన సభ్యురాలు శోభ బొడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులుబాససత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాం కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లతోపాటు రాష్ట్ర ,జిల్లా బాధ్యులు, అసెంబ్లీ కన్వీనర్లు, వివిధ మండలాల అధ్యక్షులు , మెంబర్షిప్ డ్రైవ్ ఇన్చార్జులు , మోర్చా బాధ్యులు , కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం.అక్టోబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఆదివారం సుమారు 53 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారని, వారి అస్వస్థతకు గల కారణాలను దాచి పెట్టి విషయాన్ని తప్పుదోవ పట్టించి అందుకు బాధ్యులైన వారిని కాపాడే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. ఆరు, ఏడవ తరగతి, కొందరు ఇంటర్ విద్యార్థులతో హాస్టల్ ఆవరణలో గల గడ్డిని కోయించారని, అయితే గడ్డికి రెండు రోజుల క్రితమే గడ్డి మందు స్ప్రే చేయడంతో గడ్డి కోసిన విద్యార్థినీలు విపరీతమైన దగ్గుతో అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. ఈ విషయాన్ని దాచి పెట్టి వివిధ కారణాలను చూపే ప్రయత్నం చేయడంతో పాటు వారికి మెరుగైన చికిత్స అందించడంలో కూడా నిర్లక్ష్యం వహించారని అన్నారు. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినీలు ముగ్గురిని హైదరాబాద్ కు తరలించాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, తదితరులున్నారు.


# మద్యం మత్తులో ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య



**ముత్తారం.అక్టోబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన అలువోజు వెంకటేష్ (24) అనే యువకుడు మంగళవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. లారీ డ్రైవర్ గా పని చేస్తున్న వెంకటేష్ గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం మద్యం సేవించి ఇంటికి వచ్చిన వెంకటేష్ మద్యం మత్తులో ఇంట్లోని దులానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుని తండ్రి అలువోజు స్వామి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

# కర్షకులకు అండగా కాంగ్రెస్

**- సన్నవడ్లు క్వింటాల్ కు 500 బోనస్ చెల్లిస్తాం - బోనస్ పై ప్రతిపక్ష నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కర్షకులను అండగా కాంగ్రెస్ ఎల్లవేళలా ఉంటుందని అన్నదాతలను అన్ని విధాల ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని కాల్వ శ్రాంపూర్ మండలం ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, మీర్జంపేట, క్రిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ముందుగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి వడ్ల కొనుగోలులో గింజ కట్టింగ్ లేకుండా చూసామన్నారు. దాన్య కొనుగోలు కేంద్రాల్లో గాని, మిల్లుల్లో గాని ధాన్యంలో కోత విధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, కేంద్రాల్లో 41 కిలోలు మాత్రమే ధాన్యాన్ని తూకం వేయాలని అధికంగా తూకం వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు పది, పన్నెండు కిలోల వరకు వడ్లు కటింగ్ చేశారన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కటింగ్ మాటే ఉండదని స్పష్టం చేశారు. ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాక వారికి వెంటనే రశీదులు ఇవ్వాలని, ఈ ప్రక్రియలో మిల్లర్లకు రైతులకు ఎలాంటి సంబందం లేకుండా చూడాలని అధికారులు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, బంగారి రమేష్, వీణ మునీర్, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ సింగరేణి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ స్థాపన

**- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసమే ఐఎన్టీయూసీ లేబర్ యూనియన్ స్థాపన**
**- యూనియన్‌లో పెద్ద సంఖ్యలో జాయిన్ అవ్వండి - తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్ ):** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి లో ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా ఐఎన్టీయూసీ సింగరేణి కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ను ప్రారంభించామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి ల నాయకత్వంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే దేశంలోనే మొట్టమొదటి సారి ఎక్కడ లేని విధంగా లాభాల వాటా లో నుండి వారికి 5000 రూపాయలు ఇచ్చామని అంతే కాకుండా రూపాయి కట్టకుండా 30 లక్షల ప్రమాద భీమా సౌకర్యం బ్యాంకర్ల తో మాట్లాడి ఇపించామని దీనిని త్వరలో 40 లక్షలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అంతే కాకుండా కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 పెరిగేలా చూస్తామని కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడ యూనియన్ లో పెద్ద సంఖ్యలో నమోదు కావాలని కోరారు. అనంతరం దానికి సంబందించన లోగో ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ రెడ్డి, ధర్మపురి వడేపల్లి దాస్ , వికాస్ కుమార్ యాదవ్, ఐఎన్టీయూసీ ఆర్జి-త్రీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి , అరేపల్లి శ్రీనివాస్, విజయ్ మోహన్ , రామారావ్, గడ్డం తిరుపతి, కిషన్ రావు , కొమురయ్య, పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# మాల మహానాడు అధ్యక్షుడిగా ఎలుక రాజు నియామకం



**తిమ్మాపూర్ అక్టోబర్ 30 (క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలోని లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మండపంలో బుధవారం జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలొ తిమ్మాపూర్ మండల మాల మహానాడు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. తిమ్మాపూర్ మండల అధ్యక్షులుగా ఎలుక రాజు, ప్రధాన కార్యదర్శి కర్ర మణికంఠ , గౌరవ అధ్యక్షులుగా బూడిద వినోద్ కుమార్ ఉపాధ్యక్షులుగా ముల్కరవి, దొంత తిరుపతి, సంయుక్త కార్యదర్శి గూడ తిరుపతి,లింగం కుమార్,ముల్కల రాజ్ కుమార్ కోశాధికారులు బూరుగు అంజయ్య,గౌరవ సలహాదారులు మామిడి అనిల్, సుంకే నరేందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలుక శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా పురం బాబు, రొడ్డ రమేష్, గూడ కృష్ణ, చెవుల తిరుపతి, పురం కిరణ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడి మహేష్, తళ్ల వెంకటేష్, గంట శ్రీనివాస్, ఇరుకుల్ల యాదగిరి, దామెర సత్యం నాయకులు గూడ కమలాకర్, దొంత కనకయ్య, అసోద శ్రీనివాస్, గొల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు ఎలుక రాజు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

## మోదీ బాటలో పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, (ది క్రైమ్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైరాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు. ఆ సమయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో తొలి రాఫెల్‌ను ప్రవేశపెట్టేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లివచ్చారు. రాజ్‌నాథ్ బాటలోనే ఆర్మీ చీఫ్ సహా పలువురు సీనియర్ అధికారులు సిక్కిం, పశ్చిమబెంగాల్ సహా పలు చోట్ల దసరా వేడుకలను బలగాల మధ్య జరుపుకొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- డిఆర్డిఓ రవీందర్**





**ముత్తారం.అక్టోబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఓ,మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ హాజరై మాట్లాడారు. ప్రజల సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలని సూచించారు.ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని ఎస్సీ,ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక,ఆర్థిక,విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని తెలిపారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని,సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తహశీల్దార్ సుమన్,ఎంపిడిఓ సురేష్,ఎపిఎం పద్మ, ఎన్యూమరేటర్లు ఉన్నారు.

# దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు



**ముత్తారం.అక్టోబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు తప్పవని, ఆలయాల్లోకి నిషేధించడం,దళితులను చిన్న చూపు చూసి దూషించిన చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజన్ బాబు,ఎస్సీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్,పోలీస్ కానిస్టేబుల్ రమేష్, సిఆర్పి సమ్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రం గా ఈ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దే అని డివిజన్ యుత్ కాంగ్రెస్, గ్రామ ,మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పాలాభిషేకం ఘనంగా నిర్వహించాడం జరిగింది.రామగిరి ఖిల్లా క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల ప్రచార కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం, రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజయ్య, సెంటనరీ కాలనీ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటం సత్యం, యువ నాయకడు బంకు మల్లేష్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ రత్నాపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి సాయి కుమార్,యువజన నాయకులు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# 24 మందితో నూతన టీటీడీ పాలక మండలి ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

**తిరుమల, (ది క్రైమ్ న్యూస్):** టీటీడీ పాలక మండలి 24 మంది సభ్యులతో కూడిన కొత్త జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. చైర్మన్‌గా బీఆర్ నాయుడితో పాటు మరో 24 మంది సభ్యుల పేర్లను ప్రకటించింది. సభ్యుల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా, తెలంగాణకు చెందిన ఐదుగురికి చోటు కల్పించారు. కర్ణాటకకు చెందిన ముగ్గురిని, తమిళనాడుకు చెందిన ఇద్దరిని నియమించారు. గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరికి చోటు కల్పించారు. జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటేశ్వరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, సాంబశివరావు, నన్నపనేని సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, ఆర్ఎన్ దర్శన్, జస్టిస్ హెచ్ఎల్ దత్, శాంతరామ్, రామ్మూర్తి, తమ్మిశెట్టి జానకీదేవి, బి.మహేందర్ రెడ్డి, అనుగోలు రంగశ్రీ,సుచిత్ర ఎల్లా,బూరగపు ఆనందసాయి, నరేశ్‌కుమార్, డాక్టర్ అదిత్ దేశాయ్, సౌరబ్ హెచ్. బోరా తదితరులు నియమించిన వారిలో ఉన్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే..!



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ తప్పనిసరి. అయితే ఆ బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యకరమైనది అయితే మరింత మంచిది. పౌష్టికాహారం దీర్ఘకాలం శక్తిని అందిస్తుంది. గంటల తరబడి మిమ్మల్ని పూర్తి శక్తితో ఉంచుతుంది. మంచి ఆహారం సాధారణంగా ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మపోషకాలను కలిగి ఉంటుంది. అందుకే ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే ఆహరం, పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు మీ కడుపు, ప్రేగు, మొత్తం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే.. ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారం తినాలో కొన్ని విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, మరియు యాంటీఆక్సిడెంట్లు అవసరమైనంత మేర ఉన్న అరటిపండ్లు మంచి బ్రేక్‌ఫాస్ట్‌గా చెప్పవచ్చు. ఉదయాన్నే రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ రోజును అదనపు శక్తితో ప్రారంభించవచ్చు. బ్లడ్ షుగర్ తక్కువగా ఉన్నప్పుడు అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తాయి. అదనంగా, అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. సెరోటోనిన్ మనల్ని రిలాక్స్‌గా, సంతోషంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి అల్పాహారానికి ముందు అరటిపండు తింటే మంచిదంటున్నారు నిపుణులు. ఖర్జూరం మీ రోజువారీ ఆహారంలో ఆరోగ్యకరమైన స్వీటుగా చెప్పవచ్చు. సరైన ఆరోగ్యాన్ని పొందడంలో సహాయపడే అన్ని రకాల పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఖర్జూరాలలో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, సోడియం మొదలైన ఖనిజాలు, విటమిన్లు, బీ1, బీ2, సమృద్ధిగా ఉంటాయి. మీ రోజువారీ ఆహారంలో ఖర్జూరాలను చేర్చుకోవడం వల్ల ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను నివారించవచ్చు. కొరోనరీ హార్ట్ డిసీజ్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ ఎ, బి,సి, ఇ, కె, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు ఆపిల్స్‌లో పుష్కలంగా లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే ఎక్కువ లాభాలు పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే విటమిన్ ని శరీరం త్వరగా గ్రహిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. అధిక రక్తపోటుతో బాధ పడే వారు ఖాళీ కడుపుతో ఆపిల్ తింటే చాలా మేలని అంటున్నారు. గుండె జబ్బులు వచ్చే రిస్క్ సైతం తగ్గుతుంది. అంతేకాదు, ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. మెదడు చురుగ్గా పని చేస్తుంది. శరీరం రోజంతా యాక్టివ్‌గానూ ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును సలాడ్ రూపంలోనూ, పచ్చిగా కూడా తినవచ్చు. లేదంటే ప్రోటీన్ షేక్స్‌లో యాడ్ చేసుకున్న సరే. మీరు కాఫీకి ప్రత్యామ్నాయంగా బాదం పాలను కూడా తాగవచ్చు. విటమిన్, ప్రోటీన్, ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్, మాంగనీస్, ఫైబర్‌తో నిండిన బాదం మీకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అవుతుంది. కానీ వాటిని రాత్రంతా నానబెట్టిన తర్వాత తినటం మంచిది. గుడ్లు సహజంగా లభించే ఇతర ఆహారాల కంటే ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఉదయాన్నే గుడ్లు తినటం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. కాబట్టి బరువు తగ్గేందుకు ఇదొక గుడ్ ఆప్షన్. గుడ్లలో ఐరన్, విటమిన్ డి, పొటాషియం, జింక్ ఉంటాయి. ఇవి మీ శక్తి స్థాయిలను పెంచుతాయి. ముఖ్య విషయం ఏంటంటే.. వీటిని మీరు ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే.



# ఆరోగ్యమే కాదు అందానికీ బొప్పాయి భేష్ అంటున్న నిపుణులు



సాధారణంగా ప్రకృతి ప్రసాదించే అన్ని పండ్లూ ఆరోగ్యానికి మంచివే. రోజుకి ఒక్క యాపిల్ పండు తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లే పనుండదు అంటారు. ఒక్క యాపిల్ మాత్రమే కాదు. ప్రకృతిలో లభించే పళ్లలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. అవి మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకు కూడా మంచి ఆరోగ్యాన్నిస్తాయి. బొప్పాయితో ఆరోగ్యం మాత్రమే కాదండోయ్.. అందానికి కూడా బొప్పాయి నెంబర్ 1 గా పనిచేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుతం మనం బొప్పాయి వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలగురించి తెలుసుకుందాం. బాగా పండిన బొప్పాయి చర్మం, జుట్టు, రోగనిరోధక వ్యవస్థ మొత్తానికి మేలు చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సాయపడుతుంది. అలాగే కొన్ని సాధారణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. బొప్పాయి పండులో మీ చర్మాన్ని కాంతివంతంగా మార్చే శక్తి ఉంది. అందుకే బొప్పాయి పండును ఫేస్ వాష్, ఫేస్ క్రీమ్, ఫేస్ ప్యాక్, బాడీ లోషన్ వంటి చర్మ సంబంధిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. విటమిన్లు, ఖనిజాలు, ఎంజైమ్‌లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. బొప్పాయి మన శరీరంలోని అన్ని అవయవాలకు జీవితంలోని అన్ని దశలలో ప్రయోజనకరంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు పేర్కొన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. 2013లో చేసిన ఓ అధ్యయనం ప్రకారం, విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉండే బొప్పాయి మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి ప్రోటీయోలైటిక్ ఎంజైమ్‌లను, పపైన్, చైమోపాపైన్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పపైన్ ఎంజైమ్‌లో ప్రొటీన్ కరిగిపోయే గుణాలు ఉన్నాయి, ఇవి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. డెడ్ స్కిన్ సెల్స్ ను బొప్పాయి క్లియర్ చేస్తుంది. బొప్పాయిలో లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖం ముడుతలను తగ్గించడంలో సహాయపడతాయి. 2017 అధ్యయనం ప్రకారం, బొప్పాయిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచడంలో ఉపయోగపడతాయి. బొప్పాయి.. చర్మంపై కాలిన గాయాలు ఇతర చర్మ వ్యాధులకు సహజ నివారణిగా పనిచేస్తుంది. బొప్పాయి చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కూడా. పొడిబారిన చర్మానికి తిరిగి సహజ తేమను తిరిగి తేవడంలో సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జును మీ చర్మంపై క్రమం తప్పకుండా పూయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. దాని సహజ కాంతిని తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జు మీ ముఖానికి సహజ బ్లీచ్‌లాగా పనిచేస్తుంది. బొప్పాయి మీ చర్మపు టాన్ వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని పాపైన్ ఎంజైమ్ మొటిమల మచ్చలు లేదా నల్లబడిన మోచేతులు, మోకాళ్ల వంటి ముదురు చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!





నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హోం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## కొత్త బెల్లం కంటే పాత బెల్లం వెయ్యిరెట్లు మంచిదట.. మీరూ తినండి ఎన్ని లాభాలో!

తాజా బెల్లం తినడం చాలా మందికి ఇష్టం. అయితే కొత్త బెల్లం కంటే పాత బెల్లం ఎక్కువ మేలు చేస్తుందని మీకు తెలుసా..? అవును.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది పోషకాహార నిపుణులు చెబుతున్న మాట. నేటి నుంచి వంటగదిలో కొత్త బెల్లానికి బదులు పాత బెల్లాన్ని వాడటం ప్రారంభించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 1 నుండి 2 సంవత్సరాల కాలంపాటు నిల్వ చేసిన బెల్లం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సుదీర్ఘ కాలంలో బెల్లంలోని యాంటీ ఆక్సిడెంట్, పోషక విలువలు పెరుగుతాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి 1 నుంచి 2 సంవత్సరాలలోపు పాత బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని మొలాసిస్‌ను వివిధ పోషకాలను అందిస్తుంది. పాత బెల్లం దుకాణాల్లో దొరుకుతుంది. కానీ దీని ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. బెల్లం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. బెల్లం మన జీర్ణక్రియను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. బెల్లంలో అనేక రకాల ఎంజైమ్‌లు, ఫైబర్‌లు ఉంటాయి. ఇవి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. బెల్లం ఎముకల ఆరోగ్యానికి కావల్సిన ముఖ్యమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.



# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్ధతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# చందన



## సిజేరియన్ చేయించుకోవడంలో ఏమైనా ప్రమాదం ఉంటుందా?

నాకిప్పుడు 9వ నెల. ఫస్ట్ టైమ్ డెలివరీ చాలా కష్టమైంది. ఇప్పుడు నాకు సిజేరియన్ చేయించుకోవాలనే ఉంది. దీనివల్ల ఏదైనా ప్రమాదం ఉంటుందా? ఇప్పుడు ఆపరేషన్‌ను సేఫ్‌గా చేసే సదుపాయాలు చాలానే ఉన్నాయట కదా! ఫస్ట్ టైమ్ నార్మల్ డెలివరీ అయితే రెండోసారి సిజేరియన్‌కి వెళ్లకూడదా? దయచేసి నా డౌట్స్ క్లియర్ చేయండి! ప్రసూన వనరాజు, హన్మకొండ ఏ మెడికల్ రీజన్ లేకుండా సిజేరియన్‌కి వెళ్లటం మంచిదికాదు. మీకు మొదటి కాన్పు నార్మలే అయింది కాబట్టి ఈ సెకండ్ డెలివరీ త్వరగా.. ఈజీగా అయ్యే చాన్సేసే ఎక్కువ. అయితే మీకు ఫస్ట్ డెలివరీ కష్టమైందని సిజేరియన్‌కి వెళదామనుకుంటున్నారు కాబట్టి ఎందుకు కష్టమైందో.. ఆ ప్రాబ్లమ్ ఏంటో మీరు మీ గైనకాలజిస్ట్‌తో వివరంగా చర్చించండి. అది మళ్లీ రిపీట్ అయ్యే ప్రాబ్లమ్ లేదా పెల్విక్ ఫ్లోర్ ప్రాబ్లమ్ కాకపోతే నార్మల్ డెలివరీకి ప్రయత్నించడమే మంచిది. రిస్క్‌, ప్రయోజనాలు రెండూ రెండు (నార్మల్ లేదా సిజేరియన్) డెలివరీల్లో ఉంటాయి. రికవరీ టైమ్ నార్మల్ డెలివరీ కన్నా సిజేరియన్ డెలివరీలో ఎక్కువ. అనవసరంగా సిజేరియన్ చేయకూడదని ప్రభుత్వం నుంచీ సీరియస్ అడ్వయిజెస్ ఉన్నాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా ఇదే మాటను చెబు తోంది. దీన్నిబట్టి ఆపరేషన్ రిస్క్ ఎక్కువనే కదా అర్థం. ఇందులో షార్ట్ టర్మ్ / లాంగ్ టర్మ్ రిస్క్‌ ఉంటాయి. వెజైనల్ బర్త్‌లో కొంత ఆందోళన, అన్‌ప్రిడిక్ట బులిటీ ఉంటాయి. పెయిన్ రిలీఫ్ ఇష్యూస్ ఉంటాయి. ఈ రిస్క్‌ని ఆపరేషన్‌తో నివారించినా సిజేరియన్‌తో కుట్ల దగ్గర ఇన్ఫెక్షన్ రిస్క్ ఉంటుంది. ఇది పదిమందిలో ఒకరికి వస్తుంది. తగ్గటానికి కొన్ని నెలలు పడుతుంది. అలాగే సిజేరియన్ అయిన వాళ్లల్లో కాళ్లల్లో, ఛాతీలో రక్తం గడ్డకట్టే ప్రమాదం అయిదు రెట్లు ఎక్కువ. అంతేకాదు బ్లీడింగ్ ఎక్కువై రక్తం ఎక్కించాల్సి వచ్చే రిస్క్ కూడా సిజేరియన్ కేసుల్లోనే ఎక్కువ. అధిక బరువు ఉన్న వారిలో ఈ రిస్క్‌ రెండింతలెక్కువ. బిడ్డలో కూడా టెంపరరీ బ్రీతింగ్ ప్రాబ్లమ్ ఉంటుంది. కొన్నిసార్లు ఎన్ఐసీయూ కేర్‌లో అడ్మిట్ చేయాల్సి రావచ్చు. సిజేరియన్‌ను ఎంత జాగ్రత్తగా చేసినా వెయ్యిలో ఒకరికి బవెల్ / బ్లాడర్ ఇంజ్యూరీ, యురేటర్ ఇంజ్యూరీ కావచ్చు. మళ్లీ తర్వాత డెలివరీ కూడా సిజేరియనే చేయాల్సి వస్తుంది. తర్వాత ప్రెగ్నెన్సీలో ప్లెసెంటా సిజేరియన్ స్కార్‌కి అతుక్కుని బ్లీడింగ్ ఎక్కువయ్యే ప్రమాదం ఉండొచ్చు. వెజైనల్ డెలివరీలో కూడా కొన్ని రిస్క్‌ ఉంటాయి. ఇన్‌స్ట్రుమెంటల్ డెలివరీ చాన్సెస్ ఉండొచ్చు. వెజైనల్ టేర్స్ లేదా ఎపిసియోటమీ పెయిన్ ఉండొచ్చు. కానీ పైన చెప్పిన సిజేరి యన్ రిస్క్‌ కన్నా ఇవి చాలా తక్కువ. తేలికగా ట్రీట్ చేయొచ్చు. ఈరోజుల్లో మంచి పెయిన్ రిలీఫ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఇవన్నీ ఆలోచించి .. మీకు ఇంతకు ముందు ఎదురైన ఇబ్బంది ఈసారి తలెత్తకుండా భద్రంగా వెజైనల్ డెలివరీ చేయటమే మంచిది. ఒకసారి మీ గైనకాలజిస్ట్‌తో అన్ని సవివరంగా చర్చించి మీకు, పుట్టబోయే బిడ్డకు ఏది సురక్షితమో ఆ సలహా, సూచనను తీసుకోండి.

## తొలి బధిర న్యాయవాది

కర్నాటక హైకోర్టులో ఏప్రిల్ 8న ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. బధిరురాలైన సారా సన్నీ అనే న్యాయవాది సంజ్ఞల (సైన్ లాంగ్వేజ్) ద్వారా తన వాదనలు వినిపించింది. సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రిటర్ సాయంతో సారా తన వాదనలు అద్భుతంగా వినిపించిందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.నాగప్రసన్న ప్రశంసలు కురిపించారు. అంతేకాదు సంభాషణ, వినికిడి లోపం ఉన్న న్యాయవాది వాదనలు చోటుచేసుకున్న న్యాయస్థానంగా కర్నాటక హైకోర్టు కూడా చరిత్రలో నిలిచిపోయింది. నిజానికి భారతదేశంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తొలి బధిర న్యాయవాది సారా కావడం గమనార్హం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కూడా భారతీయ న్యాయవ్యవస్థలో వివిధ నేపథ్యాలు ఉన్న మహిళల ప్రాతినిధ్యం పెరగాలని పదేపదే పేర్కొన్నారు. ఈ క్రమంలో శారీరక అవకరాలు ఉన్న భారతీయులు తమ ఆటంకాలను దాటుకొని ఏ రంగంలోనైనా రాణించవచ్చనడానికి సారా ఉదాహరణగా నిలిచిపోయింది. కేరళలోని కొట్టాయంకు చెందిన సారా బెంగళూరు సెయింట్ జోసెఫ్స్ యూనివర్సిటీలో న్యాయశాస్త్రం చదువుకున్నది. న్యాయవాద వృత్తిని చేపట్టాలనేది ఆమె కల. అంతేకాకుండా తనలా వినికిడి లోపం ఉన్నవాళ్లను ఈ రంగం దిశగా ప్రోత్సహించడానికి ఈ వృత్తిలోకి ప్రవేశించడం వెనక ప్రధాన ఉద్దేశం అంటారామె. ఇప్పుడామె నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డఫ్ అండ్ ద హ్యూమన్ రైట్స్ లా నెట్‌వర్క్‌లో క్రియాశీలక సభ్యురాలిగా కూడా సేవలందిస్తున్నారు. 2023 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టులో సారా తన వాదనలు అద్భుతంగా వినిపించింది. అలా సర్వోన్నత న్యాయస్థానంలో వాదించిన తొలి బధిర న్యాయవాదిగా కూడా చరిత్ర సృష్టించింది. ఈ కేసును భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వర్చువల్‌గా వినడం విశేషం. "జస్టిస్ చంద్రచూడ్ విశాల హృదయం తనలాంటి ఎంతోమందికి న్యాయవ్యవస్థలో ప్రవేశించడానికి ద్వారాలు తెరిచింది" అని సారా సంతోషం వ్యక్తం చేస్తున్నది.

## పాకశాస్త్ర ప్రవీణ! వంటలపై ఇష్టం ఎక్కడిదాకా వెళ్లిందంటే?



చండీగఢ్‌కు చెందిన 23 సంవత్సరాల దేవిక మన్‌చందానీ ఇప్పుడు న్యూయార్క్‌లోని ప్రముఖ చెఫ్‌లలో ఒకరు. వంటలకు సంబంధించిన ఎన్నో పోటీల్లో బహుమతులు గెలుచుకుంది. పేస్ట్రీ చెఫ్‌గా రకరకాల ప్రయోగాలు చేస్తూ తనదైన ప్రత్యేకత చాటుకుంటోంది. చిన్నప్పటి నుంచి దేవికకు వంటలన్నా, కొత్త వంటకాల గురించి తెలుసుకోవడం అన్నా చాలా ఇష్టం. ఆ ఇష్టమే తనని చండీగఢ్ వీధుల నుంచి న్యూయార్క్‌లోని ప్రసిద్ధ రెస్టారెంట్‌ల వరకు తీసుకెళ్లింది. ఆమె కుటుంబంలో, బంధువులలో పాకశాస్త్ర ప్రవీణులు ఎంతో మంది ఉన్నారు. వారి దగ్గరి నుంచి ఎన్నో కుటుంబ వంటకాలను నేర్చుకుంది. వంటలపై దేవిక ఇష్టం ఎక్కడిదాకా వెళ్లిందంటే న్యూయార్క్‌లోని కలినరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అమెరికా(సిఐఎ)లో చదివే వరకు. పాకశాస్త్ర పరిధిని విస్తరించుకోవడానికి,ప్రావీణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఈ చదువు దేవికకు ఉపయోగపడింది. 'సిఐఎ'లో అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డ్ నుంచి నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఇచ్చే అవార్డ్ వరకు ఎన్నో అవార్డ్‌లు అందుకుంది దేవిక. 'స్కిల్స్ యూఎస్ఏ బేకింగ్ అండ్ పేస్ట్రీ ఆర్ట్స్' పోటీల్లో పాల్గొనడం దేవిక కేరీర్‌లో మైలురాయిగా నిలిచింది. ఆ పోటీలో పాల్గొన్న ఏకైక భారతీయురాలిగా గుర్తింపు పొందింది. అంతేకాదు, ఆ పోటీలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఈ విజయం తనని రెండు అడుగులు ముందుకు వేసేలా చేసింది. ప్రసిద్ధ 'గాబ్రియెల్' రెస్టారెంట్‌కు సంబంధించి ముఖ్యమైన ఈవెంట్స్‌కు నాయకత్వం వహించేలా చేసింది. ఆ రెస్టారెంట్‌లో ఎప్పటికప్పుడూ కొత్త కొత్త సవాళ్లు ఎదురయ్యేవి. క్రైసిస్ మేనేజ్‌మెంట్ గురించి బాగా తెలిసిన దేవిక ఆ సవాళ్లను అధిగమించింది. ఒక విజేతగా సిఐఏ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేసే అవకాశం దేవికకు వచ్చింది. 'పాత్ వేస్ టు ఎక్స్‌లెన్స్' అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసింది. 'ఎగ్జయిట్‌మెంట్‌కు ఎనర్జీ తోడైతే ఎంత విజయాన్ని అయినా సాధించవచ్చు' అంటుంది దేవిక. 'స్కిల్స్ యూఎస్ఏ' రాష్ట్ర స్థాయి పోటీలకు న్యాయనిర్దేత పాత్ర పోషించిన దేవిక 'బేకింగ్ అండ్ పేస్ట్రీ ఆర్ట్స్'కు సంబంధించిన పోటీకి పోటీ పడుతున్న తరువాతి తరం విద్యార్థులకు మార్గనిర్దేశం చేసింది. పేస్ట్రీ చెఫ్ కావాలనే కలతో చండీగఢ్ నుంచి అమెరికాకు వెళ్లిన దేవిక తన కలను నెరవేర్చుకోవడమే కాదు చిన్న వయసులోనే ప్రముఖ 'పేస్ట్రీ చెఫ్'గా పెద్ద పేరు తెచ్చుకుంది. సూపర్ స్పీకర్.. దేవిక మన్‌చందానీ చెఫ్ మాత్రమే కాదు స్ఫూర్తిదాయక వక్త కూడా. ఆమె వంటలతో పాటు ఉపన్యాసాలకు కూడా ఎంతోమంది అభిమానులు ఉన్నారు. పనిచేస్తున్న క్రమంలోనే క్రైసిస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన సూత్రాలు పట్టుబడతాయని చెబుతుంది దేవిక. చదువుల కోసం వేరే దేశం వెళ్లే విద్యార్థులకు రకరకాల సవాళ్లు ఎదురవుతుంటాయి. తాను అమెరికాకు వచ్చినప్పుడు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి, వాటిని అధిగమించిన తీరును విద్యార్థులకు చెబుతుంటుంది దేవిక. 'విజయానికి దారి చూపుతుంది అంటుంది దేవిక. 'లక్ష్యం మీద అయోమయం కాదు స్పష్టత ఉండాలి' అంటున్న దేవిక ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తుంది.

## కెఫిన్‌తో ఇంత ప్రమాదమా.. పరిశోధనలు ఏమి చెబుతున్నాయంటే..!




కాఫీలో ఉండే కెఫిన్ శరీరానికి చాలా ప్రమాదమని పరిశోధకులు చెబుతున్నారు. మరో వైపు కాఫీ రోజూ తాగితే క్యాన్సర్ రాకుండా ఉంటుందని, గుండె సమస్యలు కూడా రావంటున్నారు. కాఫీ లేనిదే రోజు గడవని పరిస్థితి ఉంది. అలాంటిది కాఫీలో కెఫిన్ చాలా ప్రమాదకరమంటే చాలా ఆందోళన చెందాల్సిన పరిస్థితి. అయితే కెఫిన్ మంచిదే గానీ ఎక్కువగా తీసుకుంటే లేదా అలవాటు పడితే మాత్రం చాలా డేంజ్ అంటున్నారు. కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయ్.. రోజుకు 1 గ్రాము కంటే ఎక్కు కెఫిన్‌ను తీసుకుంటే మెదడు దెబ్బతింటుంది. తరచుగా ఆందోళనకు గురౌతారు. మానసిక ఒత్తిడి కూడా పెరిగే అవకాశాల్ను్నయ్. %బాఅసవ జుటటవఏ్ం శీట జశీశ్రీస ఔఫవతీ% : చల్లటి నీరు తాగుతున్నారా..? ఐతే చాలా డేంజర్..! ఓ పరిశోధన ప్రకారం పార్కిన్సాన్స్ వ్యాధి బారిన పడిన వారిలో 8 శాతం మంది కెఫిన్ వల్ల ఆ వ్యాధికి గురైనట్లు బయటపడింది. కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే చేతులు వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయంటున్నారు. కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎక్కగా మూత్రం వెళ్లే అవకాశం ఉంది. దీంతో డీహైడ్రేట్ అయి తలనొప్పటికి దారితీస్తుందంటున్నారు. కెఫిన్ తగ్గిస్తే తలనొప్పి సమస్య తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు నిరూపిస్తున్నాయ్. బ్యూటీ స్పాలో ట్యాటూ, స్కిన్ కేర్ లో ఉపయోగించే పరికరాల వల్ల వ్యాప్తి, మొదటి కేస్ నిర్ధారణ.. నిద్రలేమి సమస్యకు కూడా కెఫిన్ కారణమని తెలుస్తోంది. ఈ సమస్య యువకుల్లో కంటే వయసు పైబడిన వాళ్లల్లోనే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కెఫిన్ ఎక్కువగా తీసుకున్నవారు నిద్రపోయే సమయం తక్కువగా ఉంటోందని కనుగ్గొన్నారు. కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే రక్తపోటు కూడా ఎక్కువయ్యే అవకాశముంది. కెఫిన్‌తో అడ్రినలిన్ ఎక్కువగా విడుదలై బ్లడ్ ప్రెజర్‌ను పెరుగుతుంది. రోజు రెండు నుంచి మూడు, నాలుగు కప్పుల కాఫీ తాగే వారిలో బ్లడ్ ప్రెజర్ ఎక్కువగా ఉంటుంది. 10 కాఫీ కప్పులు తాగితే 1 గ్రాము కెఫిన్ తీసుకున్నట్లు. అలా 1.2 గ్రాముల కంటే ఎక్కువ కెఫిన్‌ను తీసుకుంటే తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కాబట్టి మితంగా కాఫీ తాగితేనే ఆరోగ్యం. శరీరంపై కెఫిన్ ఎలా పనిచేస్తుందంటే..? రోజుకు ఐదు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. కెఫిన్‌ను పూర్తిగా ఆపివేయడం కూడా మంచిది కాదంటున్నారు. రోజుకు కొంత కెఫిన్ తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుందంటున్నారు. మెదడును చురుకుగా చేసే శక్తి కెఫిన్‌లో ఉందని, అయితే ఎక్కువగా తీసుకుంటే నిద్రలేమి, పార్కిన్సాన్స్, రక్తపోటు లాంటి అనారోగ్య సమస్యలు వస్తాయంటున్నారు. శరీరంలో కెఫిన్ పూర్తిగా రక్తంలో చేరడానికి 15 నుంచి 2 గంటల సమయమే పడుతుంది. దీంతో కెఫిన్ తాగి దాన్నుంచి వెంటనే ఉపశమనం పొందాలనుకుంటారు. అందుకే పరిగడపున కాఫీ తాగితే వచ్చే చురుకుదనం వేరే సమయంలో తాగితే రాదు. కెఫిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయ్. లివర్ క్యాన్సర్, డిప్రెషన్, టైప్ 2 డయాబెటిస్ రాకుండా కెఫిన్ చేస్తుంది. కానీ ప్రతికూల ప్రభావాలు కూడా అంతే ఉన్నాయన్న విషయాన్ని మరువద్దు.

## రోజుకు రెండు గ్లాసుల పాలు.. పోషకాలన్నీ అందుతాయ్..



పాలు చిన్నపిల్లలే కాదు పెద్దలు కూడా ప్రతీ రోజూ తాగాలి. ఎన్నో పోషకాలు మనకు పాలల్లో ఉంటాయ్. రోజుకు కనీసం ఓ కప్పు పాలు తాగితే శరీరానికి కావాల్సిన క్యాల్షియం, ఇతర పోషకాలు అందుతాయ్. గర్భిణులు కూడా రోజు పాలు తాగడం వల్ల కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహదం చేస్తుంది. పాలల్లో ఎన్ని పోషకాలు ఉన్నాయ్, ఎలాంటి ప్రయోజనాలున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. పాలతో కలిగే ప్రయోజనాలు.. పాలల్లో కేవలం క్యాల్షియం మాత్రమే కాదు, క్యాలరీలు, కొవ్వు, ప్రొటీన్లు, లైసిన, అమైనో ఆమ్లాలు కూడా ఉండడం విశషం.కేవలం 150 మిల్లీలీటర్ల పాల్లో 5 గ్రాముల ప్రొటీన్ ఉంటుందంటే పాలల్లో ఉన్న శక్తి అర్థం చేసుకోవచ్చు. పాలల్లో ఉండే పొటాషియం, మెగ్నీషియం, ఫ్లేవనైడ్లు రక్తపోటును తగ్గిస్తుంది. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే పాలల్లో కొవ్వు క్షూ ఉండడం వల్ల ఈ విషయంలో వారు వైద్యులను సంప్రదించాల్సిన అవసరముంది. పళ్లపై ఎనామిల్ అనబడే గట్టి పొర ఉంటుంది. పాలు ఈ ఎనిమిల్‌ను గట్టిపరుస్తుంది. దీంతో పళ్లు పాడ్నుకాకుండా బలంగా ఉంటుంది.పాలల్లో ఉండే ఇమ్యూనో గ్లోబులిన్లు రోగనిరోధకశక్తిని పొంచుతాయ్. జున్ను పాలల్లో ఈ గ్లోబులిన్లు అధికంగా ఉంటాయ్. పాలల్లో మొత్తం 13 పోషకాలుంటాయ్. మీరు రోజూ పాలు తాగుతున్నారంటే మీ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలనూ ఇస్తున్నట్లు అనుకోవచ్చు. అన్ని పోషకాల్లో క్యాల్షియం మెండుగా ఉంటుంది. పుట్టుకతోనే యముకలు బలహీనంగా ఉన్న పిల్లలకు రోజూ రెండు గ్లాసుల పాలు వారి యుముకలను బలంగా తయారు చేస్తుంది.మానసిక ఆరోగ్యానికి కూడా పాలు చాలా మంచివని వైద్యులు చెబుతున్నారు. రోజుకు మూడు సార్లు పాలు తాగితే ఎటువంటి అనారోగ్యం మీ దరిచేరదు. చిన్న వయసు నుంచే పిల్లలకు పాలతాగడాన్ని అలవాటు చేయాలి. లేదంటే కొందరికి తరువాత పాలంటే అలెర్జీలా అనిపిస్తుంది. పాలల్లో ఇన్ని పోషకాలు ఉన్నా కూడా ఇప్పటికీ చాలా మంది పాలంటే అసహ్యించుకునేవారున్నారు.

## పెరుగుతున్న బ్రెయిన్ స్ట్రోక్ కేసులు, లక్షణాలివే!!



ప్రస్తుత సమాజంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ మీద సరైన అవగాహన లేకపోవడం వల్ల కూడా చాలామంది ముందుగా వచ్చే లక్షణాలను గుర్తించలేక బ్రెయిన్ స్ట్రోక్ బాధితులుగా మారుతున్నారు. అసలు బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి? దానిని ముందుగా ఎలా గుర్తించవచ్చు? బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే లక్షణాలు ఏమిటి? వంటి అంశాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు లక్షణాలు ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారు. మెదడుకు సరిగ్గా రక్తప్రసరణ జరగకపోయినా, లేదా మెదడుకు రక్తప్రసరణ నిలిచిపోయినా బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా భవిష్యత్తులో మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. అయితే వీటిని ముందుగానే గుర్తించాల్సిన అవసరం ఉంది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కొన్ని లక్షణాలు కచ్చితంగా కనిపిస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు అక్షయ తృతీయ రోజే లక్ష్మీనారాయణ యోగం.. వీరికి అఖండ ధనయోగం బలహీనం, తిమ్మిర్లు.. ఇలా ఎన్నో లక్షణాలు ఇక వాటిని గుర్తిస్తే తీవ్రమైన ప్రమాదం బారిన పడకుండా మన శరీరాన్ని కాపాడుకోవచ్చు .బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు శరీరం మొత్తం బలహీనంగా మారుతుంది. శరీరమంతా తిమ్మిర్లు వచ్చినట్టుగా అనిపిస్తుంది. మాటలు నత్తిగా వచ్చే అవకాశం ఉంటుంది. ఏదైనా చెప్పేటప్పుడు కూడా కన్ఫ్యూజన్ కు గురవుతారు. మెదడుకు ఆలోచించే సామర్థ్యం తగ్గిపోతుంది. ముఖంపై తీవ్రమైన ప్రభావం చూపు మందగిస్తుంది. ఒక్కోసారి రెండు కళ్ళు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. విపరీతమైన తలనొప్పి వస్తుంది. ముఖంలో మార్పు వస్తుంది. ఒక వైపుకు ముఖం జారిపోయినట్టుగా మారుతుంది. స్ట్రైట్ గా నిలబడడంలోను ఇబ్బంది వస్తుంది. శరీరంపై అదుపు తప్పుతుంది. చేతులు కూడా బలహీనంగా మారుతాయి. లక్షణాలు ఉంటే వైద్యుడిని సంప్రదించాలి బ్రెయిన్ స్ట్రోక్ తీవ్రంగా ఉన్నప్పుడు స్పృహ కూడా కోల్పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి పైన పేర్కొన్న లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ ను సంప్రదిస్తే బ్రెయిన్ స్ట్రోక్ రాకుండానే కాపాడే అవకాశం ఉంటుంది. ఒకవేళ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే త్వరగా రికవరీ అవడానికి అవకాశం ఉంటుంది. లేట్ చేసే కొద్దీ రిస్క్ ఎక్కువగా ఉంటుంది.

# రైల్వే శాఖ షాకింగ్ నిర్ణయం..

## రూ. 30వేల కోట్ల వందేభారత్ రైళ్ల టెండర్ రద్దు..

దేశంలో ప్రముఖ రవాణా సాధనమైన రైల్వే ను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా నూతనంగా వందేభారత్ రైళ్లను నడుపుతోంది. వీటిని మరింత గా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా వంద వందే భారత్ రైళ్ల తయారీకి ఆల్‌స్టోమ్ ఇండియా కంపెనీతో గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ఈ 30 వేల కోట్ల టెండర్ ను ఇటీవల భారతీయ రైల్వే రద్దు చేసుకుంది. ఈ నిర్ణయం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్.. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్ గా నిలిచింది. ఈ కంపెనీ ఒక్కో రైలు తయారీకి రూ.150.9 కోట్ల బిడ్ వేసింది. అయితే ఈ ధర ఎక్కువగా ఉందని రూ.140 కోట్లకు తగ్గించుకోవాలని రైల్వే కోరింది. కానీ రూ.145 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తోంది. ఈ



నేపథ్యంలో ధర ఎక్కువగా ఉండడంతో రైల్వే ఈ రూ. 30 వేల కోట్ల టెండర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వంద వందే భారత్ అల్యూమినియం బాడీ రైళ్ల తయారీతో పాటు నిర్వహణ కోసం ఈ టెండర్ ను వేశారు. రద్దు విషయం నిజమే.. భారతీయ రైల్వే టెండర్ ను రద్దు చేసుకున్న విషయాన్ని ఆల్‌స్టోమ్ ఎండీ ఒలివియర్ లోయిసన్ ధ్రువీకరించారు. ఆర్డర్‌ను రద్దు చేసినప్పటికీ భవిష్యత్తులో అవసరమైతే మద్దతు ఇవ్వడానికి తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక్కో రైలుకు ఈ కంపెనీ వేసిన రూ.150.9 కోట్ల ధర ఎక్కువగా ఉందని రైల్వే టెండర్ ప్యానెల్ గుర్తించింది. దాన్ని రూ. 140 కోట్లకు పరిమితం చేయాలని కోరింది. అయితే ఒక్కో రైలు సెట్‌కు రూ.145 కోట్లతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆల్ స్టోమ్ భావించింది. రైల్వే తెరిచిన రూ. 30వేల కోట్ల టెండర్‌కు వీరిదే అత్యల్ప బిడ్. మరో బిడ్ అయిన స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల బిడ్ వేసింది. గతంలో ఇలా.. గతంలో 200 వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్‌ల తయారీకి ఒక రేక్‌కు రూ. 120 చొప్పున గతంలో కాంట్రాక్ట్ మంజూరు చేసినట్లు రైల్వే అధికారి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిడ్ లో ఈ ధర ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి టెండర్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం కొన్ని నిబంధనలను సవరించనున్నారు. గతంలో మాదిరిగా కేవలం రెండు కంపెనీలే కాకుండా ఈసారి ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటారని సమాచారం. అర్హతలు.. టెండర్ కు వచ్చే కంపెనీలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి ఏడాదికి కనీసం ఐదు రైలుసెట్లను తయారు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకోసం వాటికి పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యం అవసరం. రైల్వే క్లాంట్రాక్ట్ ప్రకారం.. ఏడు సంవత్సరాలలోపు వంద రైలు సెట్టు డెలివరీ చేయాలి. గెలిచిన బిడ్డర్ డెలివరీ తర్వాత రూ.13 వేల కోట్లు అందుకుంటారు. ఆ తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహణ కోసం అదనపు రూ.17 వేల కోట్లు అందిస్తారు. హర్యానాలోని సోనేపట్ లో ఈ రైళ్లను తయారు చేయాలి.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!

మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్ఆర్ రేటును 5-10 బేసిస్



పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

## నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రిబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

## పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగంచే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హోల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# వ్యాపారం



## ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ ..




భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

## విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హోల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హోల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.





## లక్కీ భాస్కర్ ఓ మంచి సందేశాత్మక చిత్రం నిర్మాత నాగవంశీ వెల్లడి

దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఎ÷-లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఎ÷-లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980-90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా చూడలేదు. ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టదు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఒక ఫీల్‌తో వస్తారని నాగవంశీ చెప్పారు. థియేటర్ల సమస్య గురించి మాట్లాడుతూ.. ఈ పండుగకు చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. దానివల్ల మల్టీప్లెక్సులు దొరకడం కష్టంగా ఉంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సెట్ చేసుకొని ముందుకుసాగాలని అన్నారు. కిరణ్ అబ్బవరం 'క', 'అమరన్' కూడా విజయం అందుకోవాలని కోరుకున్నారు. తమ బ్యానర్‌లో బాలకృష్ణ హీరోగా చేయనున్న సినిమా అప్‌డేట్ గురించి మాట్లాడారు. దీపావళికి అప్‌డేట్ ఇద్దామనుకున్నాం. కాకపోతే సీజీ వర్క్ వల్ల కాస్త లేటు అవుతుంది. పండక్కి అప్‌డేట్ ఇవ్వలేకపోతున్నాం అని నాగవంశీ తెలిపారు.




## నయనతారపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

అగ్ర కథానాయిక నయనతార జీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైంది. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సిక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో పరిశ్రమలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడీనే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ - విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.




## ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో ఎన్టీఆర్


### తెరకు పరిచయం చేస్తున్న వైవిఎస్ చౌదరి

సీతారామరాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న వైవీఎస్ చౌదరి ఇప్పటికే పలువురు యాక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేసాడు. తాజాగా సీనియర్ ఎన్టీఆర్ కుటుంబం నుంచి మరో కొత్త నటుడిని అందరికీ పరిచయం చేస్తున్నాడు. దివంగత సీనియర్ ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ మనవడు (జానకిరామ్ కుమారుడు) నందమూరి తారకరామారావు ఫస్ట్ దర్శన్ వీడియోను వైవీఎస్ చౌదరి షేర్ చేశాడు. ప్రొడక్షన్ నంబర్ 1గా రాబోతున్న ఈ చిత్రాన్ని వైవీఎస్ చౌదరి సతీమణి యలమంచిలి గీత నిర్మిస్తుండటం విశేషం. నందమూరి తారకరామారావు హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు ఫస్ట్ దర్శన్ వీడియో చెప్పకనే చెబుతోంది. నటుడిగా అందరినీ ఇంప్రెస్ చేసేందుకు యాక్టింగ్, ఫైట్స్‌లో శిక్షణ తీసుకోవడంతోపాటు మేకోవర్ కూడా మార్చుకున్నట్టు తాజా లుక్స్‌తో తెలిసిపోతుంది. ఈ చిత్రానికి లెజెండరీ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నారు. చంద్రబోస్ పాటలు అందిస్తున్నాడు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. తాజాగా వైవిఎస్ చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్టీఆర్‌ను పరిచయం చేశారు. దీంతో ఈ అప్‌కమింగ్ హీరోకు సోషల్ మీడియాలో శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అతని ఎంట్రీని స్వాగతిస్తూ .. జూనియర్ ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు. 'రామ్ సినీ ప్రపంచంలోకి నీ మొదటి అడుగుకు అభినందనలు. సినిమా ప్రపంచం నిన్ను ఆదరించడానికి ఎదురుచూస్తోంది. నువ్వు చేసే ప్రతి ప్రాజెక్ట్ విజయం సాధించాలని కోరుకుంటున్నా. ముత్తాత ఎన్టీఆర్, తాత హరికృష్ణ, నాన్న జానకిరామ్‌ల ప్రేమ, ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి. నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావనే నమ్మకం ఉంది. నీ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉండాలి మై బాయ్' అంటూ జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. 'డియర్ రామ్.. నీకు శు భాకాంక్షలు. నువ్వు నీ తొలి సినిమాతోనే అందరూ గర్వపడేలా చేస్తావనే నమ్మకం ఉందని కల్యాణ్ రామ్ తెలిపారు. ఇక వాగ్దానం, ప్రతిజ్ఞ, ప్యాషన్.. సీనియర్ ఎన్టీఆర్ ఆశీస్సులతో నందమూరి తారక రామారావు ఇండియన్ సినిమాలోకి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నారని వైవీఎస్ చౌదరి తెలిపారు.




## హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్దార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.









## కెన్యాలో ప్రిపరేషన్ వర్క్‌లో రాజమౌళి

ప్రముఖ దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం కెన్యాలో ఉన్నారు. ఇందులోభాగంగా మంగళవారం అంబోసెలి నేషనల్ పార్క్‌లో తీసిన ఓ ఫొటోని షేర్ చేసిన ఆయన తాజాగా ఇన్‌స్టా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. అడవికి రారాజుగా పిలిచే సింహం ఫొటోని షేర్ చేశారు. 'క్రిస్ ఫాలోస్ తీసిన సెరెంగేటి (టాంజానియాలోని ఒక ప్రాంతం) రాజు ఫొటో ఇది. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తన తదుపరి సినిమా లొకేషన్స్ సెర్చ్‌లో భాగంగానే జక్కన్న అక్కడికి వెళ్లారని పలువురు భావిస్తున్నారు. దీంతో ఎంబి 29పై సినీప్రియుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. 'బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం పక్కా', 'షూటింగ్ అప్‌డేట్‌లు కూడా ఇవ్వగలరు', 'మేము కూడా మీతోనే వచ్చేస్తాం సర్' అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక మూవీ విషయానికి వస్తే.. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. విజయేంద్రప్రసాద్ కథ అందించారు. భారీ డ్జెట్‌తో యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధం కానుంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. జనవరి నుంచి ఈ సినిమా షూట్ మొదలుకానుందని ఇప్పటికే చిత్ర రచయిత ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం లొకేషన్స్ వేటలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కెన్యాలో పర్యటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com